# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 19, జనవరి 2025 16 పేజీలు




16వ పేజీలో...

## రైతు భరోసాపై విమర్శలను ప్రజలు హర్షించరు...!

మోదీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ విఫలమైంది


రాహుల్ పై ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం

ఎన్టీఆర్‌కు నివాళులర్పించేందుకు ఖమ్మం వచ్చా

మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి







# మావోయిస్టు అగ్రనేత దామోదర్ మృతి?

## పూజరికాంకేర్ అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పులు

**చర్ల, జనవరి 18, ప్రభాతవార్త :** మావోయిస్టు అగ్రనేత ( తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మిలటరీ చీఫ్) దామోదర్ ఆలియాస్ బడే చొక్కారావు శుక్రవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బీజాపూర్ జిల్లా ఊసురు పొలీస్ స్టేషన్ పరిధిలోని పూజరి కాంకేర్ అటవీప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందినట్లు మావోయిస్టు దక్షణ బస్తర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగ పేరుతో పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. పూజర్ కాంకేర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఛత్తీస్‌గఢ్ రాష్టానికి బీజాపూర్ సుకుమ దంతెవాడ జిల్లాలకు చెందిన డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా సిఆర్పీఎఫ్ ఉమ్మడి బలగాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు.

ఘటనలో 18 మంది మావోయిస్టులు మృతి

సౌత్ బస్తర్ డివిజన్ కమిటి కార్యదర్శి పేరిట లేఖ విడుదల



ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హుల నుండి నూతన దరఖాస్తుల స్వీకరణ

అర్హులు పథకాలకు ఎంపిక కాలేదని ఎవరూ ఆందోళన పడవద్దు

నూతన పథకాల అమలుపై పత్రికా ప్రకటన విడుదల చేసిన కలెక్టర్

## నాలుగు సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, జనవరి 18, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవం నుంచి ప్రభుత్వం అమలు చేసే నూతన కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు కార్యక్రమాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలను అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గ్రామసభల ద్వారా ఈ పథకాలకు ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు





# అశ్వారావుపేట ఇక నుంచి మున్సిపాలిటీ

## గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన గవర్నర్ కార్యాలయం

పేటతో పాటు రాష్ట్రంలో మరికొన్ని

ఎంఎల్ఏ జారె నేతృత్వంలో సంబరాలు

ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన జూపల్లి

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** ఎన్నాళ్ళగానో ఎదురుచూస్తున్న శుభఘడియలు రానేవచ్చాయి. అశ్వారావుపేట మున్సిపాలిటీగా అప్‌గ్రేడయింది. ఈమేరకు గవర్నర్ కార్యాలయం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ప్రక్రియ తుది దశకు చేరకున్నట్లయింది. పేటతో పాటు రాష్ట్రంలోని మరికొన్ని జిల్లాల్లోని పలు గ్రామ పంచాయతీలకూ ఈ హోదా దక్కింది. ఈ క్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ నేతృత్వంలో శనివారం పట్టణంలో వేడుక చేసుకున్నారు.

ఇందుకోసం ఎంఎల్ఏ ఎంతగా శ్రమించారో అందుకు సంబంధించిన వివరాలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి.రమేష్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మా.రాంబాబులు వెల్లడిస్తూ, ప్రజలందరికీ శుభాకాంక్షలందించారు. ఈ సదవకాశాన్ని మున్సిపాలిటీలో



## సంక్షేమ పథకాల సర్వేను వేగవంతం చేయాలి

**కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న నాలుగు సంక్షేమ పథకాల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,

- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలి
- 194 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి
- మిగిలిన 160 రెవెన్యూ గ్రామాల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి
- ఇంటింటి సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డు మంజూరు
- టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్

## మావోయిస్టు అగ్రనేత దామోదర్ మృతి..?

(మొదటి పేజీ తరువాయి..)

మావోల వేటే లక్ష్యంగా భీమారంపాడు నుండి వందల మంది భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో పూజారికాంకేర్ అటవీప్రాంతంలో మావోయిస్టుల డెన్ తారసపడటంతో ఇరివురి మధ్య పన్నెండు గంటలపాటు హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో పన్నెండు మంది మావోయిస్టులు మృతిచెందినట్లు బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజ్.పి దంతెవాడ డిఐజి కమలోచన్ కశ్యప్ బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు. కాగా ఎదురుకాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత రాష్ట్ర కమిటీ సభ్యుడు దామోదర్ దాదా ఆలియాస్ బడే చొక్కారావు మృతిచెందాడని ఆయనతో పాటు మరో ఐదుగురు హుంగి దేవే జోగా నరసింహారావు వీరమరణం పొందారని తెలిపారు. గ్రామాలపై మిసైల్ దాడులు చేస్తు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అనేక మందిని బంధీలుగా తీసుకెళ్ళి పోలీస్ స్టేషన్‌లో ఉంచుతున్నారని ఆరోపించారు. మావోయిస్టు అగ్రనేత దామోదర్ ఆలియాస్ బడే చొక్కారావు మృతిచెందనట్లు దక్షణ బస్తర్ డివిజన్ కమిటీ పేరుతో లేఖ విడుదలకావడం కలకలం రేపుతుంది. పూజారికాంకేర్ అటవీ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో 12 చనిపొయారని ఛత్తీస్‌గఢ్ పోలీసులు వెల్లడించిన మరుసటి రోజు గంగానది పేరుతో లేఖ విడుదలైంది. అందులో దామోదర్ తోపాటు మరో ఐదుగురు చనిపొయిట్లు వెల్లడించారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు మృతిచెందితే ఇరవై నాలుగు గంటలు గడిచిన తెలంగాణా మావోయిస్టు పార్టీ ఎటువంటి ప్రకటన విడుదల చేయకపొవడం గమనార్హం. దామోదర్ భద్రతా వలయంలో తెలంగాణా కేడర్ చెందిన అనేక మంది సభ్యులు ఉండగా ఒక్క దామోదర్ పేరే రావడం అనేక అనుమానాలకు తావిస్తుంది. మావోయిస్టు ప్రకటన విడుదల చేస్తే దామోదర్ మృతిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కాగా దామోదర్ ఉద్యమ ప్రస్థానం 1998లో మొదలైంది. నాటి నుండి అనేక హోదాల్లో పనిచేసి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పార్టీ మిలటరీ చీఫ్‌గా ప్రస్తుతం పనిచేస్తున్నాడు. స్వస్థలం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి దామోదర్ అన్న కూతురు బడే నాగజ్యోతి ములుగు అసెంబ్లీ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున పొటీ చేసి ప్రస్తుత మంత్రి సీతక్క చేతిలో ఓడిపొయారు. కాగా దామోదర్ కుటుంబ సభ్యలకు ఎటువంటి సమాచారం లేదని తెలిసింది. పార్టీ రాష్ట్ర కమిటీ స్పందిస్తే దామోదర్ మృతిపై స్పష్టత వస్తుంది.

## అశ్వారావుపేట ఇకనుంచి "మున్సిపాలిటి"

(మొదటి పేజీ తరువాయి..)

భాగమైన అశ్వారావుపేట- పేరాయగూడెం- గుర్రాలచెర్వు గ్రామ పంచాయతీల వారంతా వినియోగించుకుని, అభివృద్ధికి సహకరించాలని ఎంఎల్ఏ ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. కాగా "ఏక్ట్‌నెంబర్:4/2025" తేదీ:04.01.2025 పై గెజిట్ జారీ చేశారు. తెలంగాణా మున్సిపల్ ఏక్ట్-2019 కి సవరణ అదే విధంగా ఎమెండ్‌మెంట్ ఏక్ట్-2025 గా తాజా ఉత్తర్వును నిర్దేశించారు. దీనిప్రకారం జనగాం జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్ రూరల్లో నర్సంపేట్, హన్మకొండ జిల్లాలో పర్కాల్, మహబూబాబాద్ జిల్లాలో కె.సముద్రం, ఖమ్మం లో ఏదులాపురం, మహబూబాబాద్‌లో దేవరకద్ర, మంచిర్యాల్‌లో ఇదే మంచిర్యాల్ మున్సిపాలిటీలోకి మరొన్ని విలీనం, నారాయణ్‌పేట్‌లో మద్దూర్, సంగారెడ్డి లో గద్దపోతారం, గుమ్మడిదల, తెల్లాపూర్, అమీన్‌పూర్, మేడ్చల్‌మల్కాజ్‌గిరి లో దమ్మాయిగూడెం, నగరం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, రంగారెడ్డి జిల్లాలో పెద్దఅంబర్‌పేట్, షంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ లు ప్రస్తుతం మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ అవ్వబోతున్నాయి.

### మెచ్చా హయాంలోనే శ్రీకారం

గత బిఆర్ఎస్ హయాంలోనే నాటి ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు అశ్వారావుపేట కి మున్సిపాలిటీ హోదా తెచ్చేందుకు శ్రీకారం చుట్టిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేసుకోవడం అనుచితం. అప్పటి మంత్రి కెటిఆర్ ని స్వయంగా కలిసి, నాగేశ్వరరావు ఈ ప్రతిపాదనని ముందుకు తెచ్చారు. అంతే కాదు అందుకోసం ఆయన చాలా పట్టుబట్టి తదనుగుణమైన ఆర్డర్‌ని ఆనాడే పొందడం గమనార్హం. కాకపోతే ఇలాంటి విషయాలు క్షణాల్లో అవ్వవు కదా. అమలులో అనేక పాలనాపరమైన విఘ్నాలు వచ్చిపడ్డాయి. ఇంతలో ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం ఇదంతా తెలిసిన విషయాలే. ఐతే ఆ తరువాత ఎన్నికైన జారె.ఆదినారాయణ మాత్రం మెచ్చా వారసత్వాన్ని కొనసాగించారు. ఎలాగైనా అశ్వారావుపేట ని మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని కాలికి బలపం కట్టుకుని రాజధానిని ఊపిరిసలపనీయలేదు. జూపల్లి రమేష్ ఆయనవెంట నడిచారు. హైద్రాబాద్ వెళ్ళిన ప్రతీసారీ సంబంధిత మంత్రిత్వశాఖల వద్ద ఫైళ్ళు వేగంగా కదిలేలా అలుపెరుగని కృషి చేసి చివరికి ఈ ద్వయం సాధించింది. ఈ సంతోష సమయంలో శనివారం నాటి వేడుకలకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. మున్సిపాలిటీ లో ఎన్ని అనుకూలతలుంటాయో వాటన్నింటినీ వాడుకుని అశ్వారావుపేట ని పూర్తి స్థాయిలో నగరీకరణ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంఎల్ఏ జారె ఆదినారాయణ ప్రభాతవార్తతో మాట్లాడుతూ చెప్పారు. నియోజకవర్గ ప్రధాన స్థానమే కాకుండా మున్సిపల్ హోదా వస్తున్నందున, ఇక్కడి దొంతికుంట చెరువుని ఆధునీకరించి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేస్తామన్నారు. టౌన్‌ని యూనిట్‌గా తీసుకుని డ్రెయిన్ వ్యవస్థని అందించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, వేముల ప్రతాప్, కాసాని పద్మశేఖర్, నండ్రు రమేష్, జూపల్లి ప్రమోద్, టెలికం అడ్వయిజరీ కమిటీ సభ్యులు పల్లేల రామలక్ష్మయ్య, బొడ్డు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సర్వేను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వే పురోగతిపై జిల్లాలోని తాసిల్దార్లు ఎంపీడీవోలతో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. రైతు భరోసా పథకం అమల్లోకి భాగంగా జిల్లా లోని 354 రెవెన్యూ గ్రామాలలో భూ సర్వే నిర్వహించి ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలన్నారు. 354 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటివరకు 194 రెవెన్యూ గ్రామాల సర్వే పూర్తి అయిందని మిగిలిన 160 రెవెన్యూ గ్రామాల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డు మంజూరు లో భాగంగా ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా జిల్లాలో 29141 దరఖాస్తులు వచ్చాయని అదేవిధంగా రేషన్ కార్డులో కొత్త సభ్యులను జతపరచడానికి గాను 10796 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ దరఖాస్తులన్నింటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా ప్రతిరోజు సాయంత్రం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన మరియు కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుని జాబితాలో పేరు రాని అర్హుల వివరాలను కూడా నిర్దేశిత పట్టికలో నమోదు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

## నాలుగు సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఈ పథకాలకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే గ్రామ సభలలో లేదా ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఉన్న 1077 కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేసి కూడా తమ దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు అందుతాయో లేదో అని ప్రజలకు ఆందోళన అవసరం లేదని, ఈ పథకాలకు ఎక్కడ డెడ్ లైన్ లేదని, ప్రాథమిక జాబితాలో పేరు లేనంత మాత్రాన ఎవరు ఆందోళన చెందవద్దని, పథకాలకు అర్హత ఉన్నట్లు భావిస్తే వెంటనే దరఖాస్తును సమర్పించాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నూతన అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని, ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్మార్ట్ సిటీ పనులు గడువులోగా పూర్తి చేయండి: గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్వినీ తానాజీ

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ పరిధిలో స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచి నిర్దేశి తగడువులోగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ఎండి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో స్మార్ట్ సిటీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పథకం కింద 944.67 కోట్ల రూపాయలతో 108 అభివృద్ధి పనులను చేపట్టగా అందులో ఇప్పటికే 57 పనులు పూర్తయినాయని, మిగిలిన వివిధ పురోగ దశలలో కొనసాగుతున్న 51 పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి వరకు పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, స్మార్ట్ సిటీ పీఎంసి భాస్కర్ రెడ్డి, ఈ ఈలు మహేందర్, శ్రీనివాస్, శంతోష్ బాబు, డీఈ రవి కిరణ్, ఏఈలు పాల్గొన్నారు.

## రైతుల పండుగ సంక్రాంతి రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు: ఏనుగుల రాకేష్ రెడ్డి

*భీమదేవరపల్లి జనవరి 18 ప్రభాతవార్త:*

తెలుగు ప్రజల సంక్రాంతి పండుగ రైతులదే అని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. శనివారం రోజున మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ వీరభద్రుడికి మొక్కలు చెల్లించుకుని ప్రత్యేక పూజలు జరిపి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆధ్యాత్మికత శోభ నెలకొందని ఉత్తర భారత దేశంలో ప్రోత్సహిందువులు త్రివేణి సంగమం లో కుంభమేళా పవిత్ర సానాలు చేస్తుంటే రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు పంట చేతికొచ్చిన రైతులు సంక్రాంతి సంబరాలు జరుపుకుంటారని తమ మొక్కులు పండించిన పంటతో సమర్పించుకుంటారని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగర వి మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ సంఘ సంపత్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, దార్నా శ్రీనివాస్, ఎర్రోజు వినయ్ గుడి కందుల రాజు జక్కుల రాజు గుడి కందుల పూర్ణచందర్, ఏదలాపురం సంపత్, ఏదలాపురం మొగిలి జట్టు రాజేందర్ పవన్ కళ్యాణ్ పిన్నింటి విజయ్ లక్ష్మణ్ సాయి పాల్గొన్నారు

## హాజరత్ మాషుఖ్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

హాజరత్ మాషుఖ్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బల్దియా పరిధి 40వ డివిజన్ కరీమాబాద్ ఉర్సు దర్గా ప్రాంతములో ఈ నెల 22 నుండి 24 వరకు జరుగనున్న ఉత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై శనివారం కమిషనర్ వివిధ విభాగాల అధికారులు దర్గా ప్రాంతం లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉత్సవాల నేపథ్యం లో దర్గా ఆవరణ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని, గ్యాంగ్ వర్క్ ల ద్వారా క్లీనింగ్ ప్రక్రియ చేపట్టాలని, విస్తృతం గా లైటింగ్ ఏర్పాటు చేయాలని ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు జరగాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

## మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



చండ్రుగొండ ప్రభాతవార్త

తెలుగు జాతి ఖ్యాతిని, ప్రతిష్టను, ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసిన మహనీయుడు నందమూరి తారకరామారావు అని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర అన్నారు. నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 29వ వర్ధంతి సందర్భంగా శనివారం చండ్రుగొండ మండల వ్యాప్తంగా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బెండలపాడు, రావికంపాడు, చండ్రుగొండ ప్రధాన సెంటర్ లో టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కమ్మ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతిని పునస్కరించుకొని భారీ అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... సినీ రంగంలో ప్రజలు మెచ్చిన పాత్రలు పోషించి అందరి మన్నలను అందుకోవడమే కాకుండా జాతీయ పార్టీలు తెలుగు రాష్ట్రంపై చిన్నచూపు చూపడంతో పాటు తెలుగు ప్రజలను అణిచివేయడం జరిగిందని. దీనిని చూసి తట్టుకోలేకపోయినా ఎన్టీఆర్ తెలుగు రాష్ట్రానికి ప్రాంతీయ పార్టీ ఉండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి మొదటి ఎన్నికల్లోనే జాతీయ పార్టీలను ఓడించడం జరిగిందన్నారు. పార్టీ గెలుపు తర్వాత అనేక అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశారని అలాగే తెలుగు జాతి ఖ్యాతిని, ప్రతిష్టతను, ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసి మహనీయుడుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావలమడుగు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కొడుమూరి సత్యనారాయణ, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు జి విజయలక్ష్మి, చిరుమామిళ్ల కిరణ్, నారపోగు రాంబాబు, అఖిలపక్ష నాయకులు కొనకండ్ల వెంకటరెడ్డి, ధారా బాబు, మేడా మోహన్ రావు, మాలోత్ బొజ్యా నాయక్, దారం గోవిందరెడ్డి, నరుకుల్ల వాసు, వరికూటి వెంకట్రావు, పెద్దిని వేణు, సత్తి నాగేశ్వరరావు, మారుతి సత్యనారాయణ, ఐఎన్ టియూసి నాయకులు బాబా, హరిబాబు, చావలమడుగు లక్ష్మణ్, రత్నాకర్, నాన్నక సంపత్, సూర నరేష్, కృష్ణ, పారుపల్లి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంజనాపురంలో ఎన్టీఆర్ వర్ధంతి

తల్లాడ, ప్రభాతవార్త :

మండలంలోని అంజనాపురంలో ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ సర్పంచ్, ఎంపిటిసి కొమ్మినేని విద్యాసాగర్, కొమ్మినేని ప్రభాకరరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కేతినేని చలపతి ఆధ్వర్యంలో వేర్వేరుగా వేడుకలు నిర్వహించారు.

## సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి




పెనుబల్లి, జనవరి 18, ప్రభాతవార్త

ఈ నెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరగనున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి కోరారు. నల్లమల అరుణ ప్రతాప్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, గ్రామాల్లో, పట్టణాల్లో మౌలిక వసతుల సాధన కోసం ఈ మహాసభల్లో పోరాటాల రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల కమిటి సభ్యులు మిట్టపల్లి నాగమణి, చెమట విశ్వనాథం, భూక్య ప్రసాద్, చలమాల నరసింహారావు, కండె సత్యం, చిలక రామచంద్రు, కలకోట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఆక్రమణల తొలగింపు



మధిర జనవరి 18 ప్రభాతవార్త

మధిర పట్టణంలో ప్రధాన రహదారిపై రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్న దుకాణాలను మున్సిపల్ యంత్రాంగం తొలగించే చర్యలు చేపట్టింది. శనివారం కమిషనర్ అరిగేల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ పోలీసుల సహకారంతో తొలగింపు ప్రక్రియకే పట్టారు. రెండేళ్ల క్రితం పట్టణంలోనిరోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించి అర్హులైన కొంతమందికి బడ్డీ కొ ట్లు తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసుకోవడానికి స్థలాన్ని కేటాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిరిగి రోడ్డు కు ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేసుకొని ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తుం డడంతో వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న దుకాణాలను తొలగించాలని వారం రోజుల క్రితం నోటీసులు దారి చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ క్రమంలో శనివారం దుకాణాలను తొలగించే చర్యలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. తోపుడు బండ్లతో వ్యాపారం చేసుకునే వారు కూడా ప్రజలకు వాహనాలు రాకపోకలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని కోరారు.

## 'పాలేరు' లో అధికారుల బృందం పర్యటన

### ఇటీవల వచ్చిన వరదలవల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించిన రాష్ట్రస్థాయి అధికారులు

కూసుమంచి, జనవరి 18 (ప్రభాతవార్త) :

గత ఏడాది ఖమ్మంజిల్లా పాలేరు రిజర్వాయర్‌కు పోటెత్తిన వరదల కారణంగా జరిగిన నష్టానికి జిల్లా అధికారులు పంపిన అంచనాలను





క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు హైదరాబాద్‌నుంచి ఉన్నతస్థాయి అధికారుల బృందం శనివారం పాలేరులో పర్యటించారు. ఈ బృందానికి ఖమ్మంజిల్లా నీటిపారుదలశాఖ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎండ్ ఆపరేషన్స్ ఓఎన్ఎం చీఫ్ ఇంజినీర్ శ్రీదేవి, ఈఈ ఆర్ వెంకటరమణ, డీఈ నాగజ్యోతిలు హాజరై జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వరదలకారణంగా రిజర్వాయర్ అలుగు స్పిల్‌వే దెబ్బతినడం జరిగిందని, దాని పునరుద్ధరణకు అవసరమగైన ప్రణాళికలు ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. అలాగే ఎస్కేప్ లాకలను పరిశీలించారు. కట్ట అక్కడక్కడ నీరు లీకవడం గమనించి అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, కట్టను పటిష్టపరిచేందుకు అవసరమైన అంచనాలకు సంబంధించి ఎస్ఈతో చర్చించారు. అందుకు అనుగుణంగా కట్టను పటిష్టపరిచేలా చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. అనంతరం పాతకాలువను పరిశీలించారు. పాతకాలువ కాలిన లైనింగ్, కాలిన యూటీ బేస్‌వాల్‌కు అంచనాలను పరిశీలించారు. అనంతరం ఖమ్మంనుంచి అధికారులు పంపిన అంచనాలకు, జరిగిన నష్టానికి కొంత తేడాలు ఉన్నట్లు వారు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. యూటీ కాలినవద్ద పోసిన మట్టికట్టను





పరిశీలించారు. మట్టి కట్ట పోసిన తీరుపట్ల వారు కొంత అసహనం వ్యక్తంచేశారు. కట్టమొత్తం పగుళ్లురావడంతో ఎందుకిలా జరిగిందని మండలించారు. పటిష్టంగా రోలింగ్ చేయకపోవడంవల్లే జరిగిందని డీఈ రత్నకుమారిని, ఏఈ కోటేశ్వరరావును సున్నితంగా మందలించారు. అందుకు వారు రైతులకు సాగునీరు అందించాలనే త్వరత్వరగా పనులు నిర్వహించడం జరిగిందని సమాధానం చెప్పడంతో వారు సానుకూలంగా స్పందించారు. ప్రధానంగా జిల్లా అధికారులనుంచి వచ్చిన అంచనాలకు, క్షేత్రస్థాయి పరిశీలనద్వారా జరిగిన నష్టానికి తారతమ్యం ఉందని గమనించామని వారు తెలిపారు. అందుకు అనుగుణంగా నివేదికలు ప్రభుత్వానికి అందిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ శ్రీదేవి, ఈఈ వెంకటరమణ, డీఈ నాగజ్యోతి, ఖమ్మం ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, డీఈలు ఎం మధు, రత్నకుమారి, ఏఈలు కోటేశ్వరరావు, శేఖర్, వర్క్ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, వెంకన్న, లస్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు వృద్ధుడు అగ్నికి ఆహుతి





నేలకొండపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:

రాజేశ్వరపురం గ్రామం లోని ఎస్సీ కాలనీకి చెందిన బత్తిని వెంకులు (80) అనే వృద్దుడు ప్రమాదవశాత్తు మంటలలో చిక్కుకుని మంచం పైననే కాలి శవమై అగ్నికి ఆహుతై పోయిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వృద్దుడు బత్తిని రాములుకు చట్ట తాగే అలవాటు ఉందిని, ఆమైకంలో చుట్టను ఆర్పకుండా జేబులో వేసుకుని ఆదమర్చి నిద్రపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అంటున్నారు. వృద్దుడు బత్తిని వెంకులు లేవలేని పరిస్థితిలో ఉండటం వలననే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని వారు చెప్పారు. మృతుడు వెంకులుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నేలకొండపల్లి పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

మధిర జనవరి 18 ప్రభాతవార్త



మూడు రోజుల క్రితం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల వద్ద అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. గుర్తుతెలియని వ్యక్తి మృతదేహంగా భద్రపరిచిన మూడు రోజుల అనంతరం బంధువులు ఎవరు రాకపోవడంతో అట్టి మృతదేహాన్ని శనివారం పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ సిబ్బంది సమక్షంలో ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్,గణేష్ ల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

మధిర జనవరి 18 ప్రభాతవార్త

రేషన్ కార్డు జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అర్హులందరికీ రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు ఏర్పడుతున్నట్లు మధిర తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఇంటింటి సర్వేలో (కులగణన)రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నప్పటికే, సర్వేలో అనివార్య కారణాలవల్ల నమోదు కానప్పటికీ, రేషన్ కార్డు పొందేందుకు అర్హత కలిగిన వారు దరఖాస్తులను కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు వారి దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు కుటుంబ సభ్యుల వివరాలు కోరారు. రేషన్ కార్డుల సర్వే జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది తమ పేర్లు రాలేదని ఆందోళన చెందుతున్నారని, మరోసారి అర్హులైన వారి నుండి దరఖాస్తు తీసుకొని రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఆహార భద్రతా కార్డుల సర్వేపై క్షేత్రస్థాయి పరిశీలన

బోనకల్, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆహార భద్రత పథకం(రేషన్ కార్డులు) ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ శనివారం పరిశీలించారు. మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి సర్వే బృందంతో క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. ఆహార భద్రత కార్డుల కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.




## ఛలో ఐటిడిఏ ముట్టడి కరపత్రాల ఆవిష్కరణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఆదివాసీ చట్టాలు, పెసా చట్టాలు ఐదవ షెడ్యూల్‌లో అనుసరించిన చట్టాలు అమలు పరిచేందుకు తలపెట్టిన ఛలో ఐటిడిఏ ముట్టడి కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో ఆదివాసీలు పాల్గొనాలని, ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు పిలుపునిచ్చారు దుమ్ముగూడెం మండలం కోయనర్సాపురంలో భద్రాచలం ఐటిడిఏ ముట్టడి కరపత్రాలను శనివారం ఆయన ఆవిష్కరించారు. జనవరి 20వ తేదీన ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏజెన్సీలో ఉన్న చట్టాలు అమలు పరిచేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

## దుమ్ముగూడెంలో ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 23వ వర్ధంతిని దుమ్ముగూడెం మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆ పార్టీ మండల కన్వీనర్ కొమురం దామోదర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కృషి ఉంటే మనుషులు రుషులు అవుతారనే నానుడికి నిదర్శనం నందమూరి తారక రామారావు అని, రాజకీయ రంగంలో ప్రవేశించి ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు, సంక్షేమ పథకాలు పేదల గుండెల్లో నిలిచిపోయాయని అన్నారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీలో పాలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెల్లా వేణుగోపాల్, ముళ్ళపూడి ప్రసాద్, తాళ్ళూరి వీరాజు, శిరపు వీరాజు, నల్లూరి వీరాజు, జీరి సత్యనారాయణ, నర్సింహారావు, భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## రూ.11 లక్షల గంజాయి పట్టివేత

**-ఇద్దరు వ్యక్తుల అరెస్ట్**

**-కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఒరిస్సా నుంచి ఉత్తరప్రదేశ్ బాండా జిల్లాకు కారులో అక్రమంగా రవాణా చేస్తున్నటువంటి 31.06 కేజీల గంజాయిని శనివారం భద్రాచలం సమీపంలో ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ఇన్స్పెక్టర్ కార్లో భాండా జిల్లాకు చెందిన అంజనీ కుమార్, సంజీవ్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు కారులో గంజాయి తరలిస్తున్నారని సమాచారం అందుకున్న ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు భద్రాచలం చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మధ్యప్రదేశ్ కు చెందినటువంటి కారుగా నిలిపి తనిఖీలు చేయక అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయితోపాటు మూడు లక్షల విలువ చేసే కారు రెండు సెల్ ఫోన్లు కలిపి మొత్తంగా రూ.11 లక్షల విలువ కలిగిన గంజాయి కార్లను స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. గంజాయిని పట్టుకున్న వారిలో ఎన్ఫోర్స్మెంట్ సిఐ సిహెచ్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఎంఏ కరీం, కానిస్టేబుల్ సుధీర్, వెంకటేశ్వర్లు, హరీష్ ,విజయ్, ఆనంద్, హనుమంతు, ఉపేందర్లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, గణేష్ అభినందించారు.

## స్టూడెంట్ కౌన్సిలర్ అవుట్సోర్సింగ్ పోస్టుల కొరకు దరఖాస్తులను ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నడపబడుతున్న తెలంగాణ ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాల్లో పనిచేయుటకు అర్హులైన తెలంగాణ రాష్ట్రం నుండి మాత్రమే తాత్కాలికంగా స్టూడెంట్ కౌన్సిలర్ అవుట్సోర్సింగ్ పోస్టుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల విద్యార్హతలు పి జి లో ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి సైకాలజీ లేదా క్లినికల్ సైకాలజీలో విద్యార్హతలో పొందిన మార్కుల ఆధారంగా మరియు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయబడునని అన్నారు. అభ్యర్థులు ఈనెల 20 నుండి 23 వ తేదీలోగా తమ దరఖాస్తులను ప్రాంతీయ సమన్వయ అధికారి వారి కార్యాలయము ఐటిడిఏ భద్రాచలం నందు స్వయంగా సమర్పించాలని, దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అభ్యర్థుల విద్యార్హతల ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన మరియు ఇంటర్వ్యూ ద్వారా ఖాళీ పోస్టుల వారీగా ఎంపిక చేయబడతాయని, వివరాల కోసం ప్రాంతీయ సమన్వయ అధికారి వారి కార్యాలయం భద్రాచలం చరవాణి నెంబర్ 9704178525 ద్వారా తెలుసుకోవాలని ఆయన అన్నారు. అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు నమూనా ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలని, బయోడేటా ఫారం ద్వారా సమర్పించకూడదని, అభ్యర్థులు అసంపూర్తిగా లేదా తప్పుడు సమాచారంతో నింపిన దరఖాస్తులు తిరస్కరించబడతాయని, అభ్యర్థులు ఏ విధమైన అననుకూల మార్గాలను అనుసరించిన లేదా నియమాలను పాటించకపోతే ఆ దరఖాస్తులను తక్షణమే



తిరస్కరించబడతాయని, పీవో ఐ టి డి ఏ భద్రాచలం ప్రామాణిక అధికారి అవసరమైనప్పుడు ఖాళీలను పెంచడం లేదా తగ్గించడం మరియు నోటిఫికేషన్ ను ఎప్పుడైనా రద్దు చేసే అధికారం కలిగి ఉంటారని ఆయన అన్నారు. మొత్తం నాలుగు పోస్టులు కలవని, ఎంపిక కాబడిన అభ్యర్థులు చర్ల, దుమ్ముగూడెం, టేకులపల్లి, సింగరేణి ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాల్లో పనిచేయవలసి ఉంటుందని అన్నారు. గతంలో స్టూడెంట్ కౌన్సిలర్ ఔట్సోర్సింగ్ నిర్వహించిన ఇంటర్వ్యూలు కొన్ని అనివార్య కారణాలవల్ల రద్దు చేయడం జరిగినదని, ఈ విషయాన్ని దరఖాస్తు చేసిన అభ్యర్థులు గమనించగలరని ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ ఆర్ సి ఓ నాగార్జున రావు తెలిపారు.

## పండుగ వాతావరణాన్ని తలపించేలా బాలమేళా

**-ఫిబ్రవరి 3న నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో బాలమేళా**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న 24 పాఠశాలల విద్యార్థులచే బాలమేళా నిర్వహిస్తున్నట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఫిబ్రవరి 3వ తేదీన నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న అన్ని ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులచే బాలమేళాను నిర్వహిస్తున్నామని, 1 నుంచి 5వ తరగతులు చదువుతున్న విద్యార్థుల యొక్క అభ్యసన స్థాయిలో ఎస్ఎల్ఎన్ అనుగుణంగా జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించే విధంగా సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ సాంస్కృతిక, క్రీడల, కళలలో విభిన్న నేపథ్యాలను పరిగణలోకి తీసుకుంటూ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి బాలమేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులతో శనివారం ఒక సమావేశం ఏర్పాటు చేసి బాలమేళా నిర్వహణపై తగు సూచనలు, సలహాలను ఆయన అందించారు. పాఠశాల స్థాయిలో నిర్వహించే బాలమేళాలో తరగతుల వారిగా తెలుగు, గణితం, ఇంగ్లీష్ అంశాలలో ముగ్గురు చొప్పున విజేతలను ఎంపిక చేసి పాఠశాల స్థాయిలో బహుమతుల ప్రధానం చేయాలని, పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను జిల్లా కాంప్లెక్స్ స్థాయిలో పోటీలకు తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ బాలమేళాలో రిసోర్స్ పర్సన్స్‌గా కారంపూడి దశరథబాబు, చిగురుమళ్ళ శ్రీనివాస్, ఎం.కిషన్, ఎన్.ఆశాలత, జీ.శ్రీనివాస్‌లు, కార్యాచరణ ప్రణాళికలను రూపొందించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలకు ఇంచార్జ్‌లను నియమించారు.

## రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రజలకు ఒక ప్రకటన ద్వారా తెలియజేసినట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని, కొత్తరేషన్‌కార్డుల లిస్ట్‌లో పేరు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కులగణన, సోసియా ఎకనమిక్ సర్వే పాత రేషన్‌కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేశారని, ఎవరికైనా కార్డులు రాని పక్షంలో గ్రామసభలో మళ్ళీ ధరఖాస్తులు చేసుకోవచ్చునని, అర్హులైన వారికి రేషన్‌కార్డులు అందించాలని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసినట్లు దుమ్ముగూడెం ఎమ్మార్వో తెలిపారు.

## ఎల్ అండ్ టి చైర్మన్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

**-లేదంటూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తాం**

**-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




ఎల్ అండ్ టి కంపెనీ చైర్మన్ సుబ్రమణ్యం వారానికి 90 గంటలు పని చేయాలని, ఆదివారం కూడా పని చేయాలని, ఇంట్లో కూర్చొని భార్య ముఖాం చూస్తూ కూర్చుంటారా అని చేసిన వ్యాఖ్యలు కార్మికవర్గం మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని, కార్మికవర్గ శక్తి ని పీల్చి పిప్పి చేసే కుట్ర ఈ వ్యాఖ్యల్లో ఉన్నదని, ఈ వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హెచ్చరించారు. భద్రాచలంలో చంద్రరావు భవన్‌లో వైద్య ఆరోగ్య శాఖ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల, కార్మికుల జిల్లా విస్తృత సమావేశం రాష్ట్ర నాయకులు సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భూపాల్ మాట్లాడుతూ కార్పొరేట్లు, పెద్ద పెద్ద పెట్టుబడిదారులు తమ లాభాల రేటు ని పెంచుకోవడానికి కార్మికులు, ఉద్యోగుల మూల్గులు పీల్చి పిప్పి చేయడానికి పని గంటలను పెంచాలని, తరచు ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. గతం లో ఇన్ఫోసిస్ కంపెనీ చైర్మన్ నారాయణ మూర్తి కూడా వారానికి 70 గంటల పని ఉండాలని అన్నారన్నారు. కార్మికులను మనుష్యులుగా చూడటానికి కానీ, వారికంటూ ఒక కుటుంబం ఉంటుందని కానీ సోయ లేకుండా మాట్లాడుతున్నారన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఇటువంటి వారి కోసమే పట్టుకొచ్చినదని అన్నారు. ఎనిమిది గంటల పని దినం కోసం వీరోచితమైన పోరాటం జరిగి, ఆ పోరాటం లో పన్నెండు మంది కార్మికుల అమరత్వం తో ఎనిమిది గంటల పని దినం వచ్చినదని గుర్తు చేశారు. రాబోయే కాలం లో ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకోవడం కోసం పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపు ఇచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్, సిఐటియు భద్రాచలం పట్టణ నాయకులు వై.వెంకటరామారావు, బండారు శరత్ బాబు, నకిరికంటి నాగరాజు, లక్ష్మణ్, యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సురేందర్, గంగా, సంతోష్, రవి, రమ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీముత్యాలమ్మ వారికి ఇత్తడి గరిగ అందజేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారికి శనివారం అమ్మవారి భక్తులు ఇత్తడి గరిగను ఆలయ కమిటీకు అందజేశారు. పూర్వం దుమ్ముగూడెం గ్రామంలో నివాసం ఉన్న కొత్తూరి ఆదినారాయణ, పుల్లమ్మల కుటుంబసభ్యులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా నర్సరావుపేట గ్రామంలో ఉంటున్న ఆలంపల్లి వెంకటరత్నం కుమార్తె రూపావతి వారి కుటుంబసభ్యులు అమ్మవారికి మొక్కుబడిగా ఇత్తడి గరిగను ఆలయ కమిటీకు అందించారు. అమ్మవారి ప్రతిరూపమైన ఇత్తడి గరిగను తీసుకువచ్చిన భక్తులను సాధరంగా దేవాలయంలోకి ఆహ్వానం పలికి అమ్మవారి గర్భగుడిలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా

- విమానాశ్రయం, కార్పొరేషన్ల కల సాకారం కాబోతోంది
- ఎమ్మెల్యే సాంబశివరావు
- రూ.45 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





*కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:* కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రధాన ఎజెండాగా చేసుకొని అనునిత్యం శ్రమిస్తున్నానని, అవధులు లేని అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించి కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలుపుతానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 27వ వార్డులో పరిధిలోని ప్రగతి మైదానంలో రూ.20లక్షలు, అదేవిధంగా రూ.25లక్షల వ్యయంతో చేపట్టనున్న ఎంపవర్మెంట్ సెంటర్ అభివృద్ధి పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణాన్ని నగరాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించానని తెలిపారు. ప్రజల అవసరాలు గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో వివిధ పథకాల్లో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామని, అభివృద్ధి విషయంలో రాజకీయాలని తావుండబోదని, సమస్యలులేని ప్రతి వార్డు, ప్రతి పంచాయతీగా తెర్చిదిద్దే వరకు విశ్రమించబోనను స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి గురైన క్రీడారంగంపై దృష్టిసారించానని, అందుబాటులో ఉన్న క్రీడామైదానాలను, ఓపెన్ జిమ్ములను సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతోపాటు పంచాయతి కేంద్రాల్లో క్రీడాకారులకు కావాల్సిన ఏర్పాట్లు చేసి క్రీడలను, క్రీడాకారులని ప్రోత్సహిస్తానని తెలిపారు. సామాన్యులకు సైతం అందుబాటులో వుండే విధంగాని కొత్తగూడెంలో విమానాశ్రయం నిర్మాణం, హరిత హోటల్, అభివృద్ధికి బాటలువేసే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తన కల అని వీటిని సాకారం చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. అభివృద్ధిపనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రసాద్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, శేషాంజన్ స్వామి, డీఈ రవీందర్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, విజయ్ కుమార్, రూక్మెందర్ బండారు, అంబుల వేణు, లక్ష్మణ్, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, నెరేళ్ల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, లింగేష్, జోసెఫ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



*పాల్వంచ టౌన్, జనవరి 18 - ప్రభాతవార్త:* తెలంగాణా రాష్ట్ర ప్రజల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీలో అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వే ప్రక్రియను కొత్వాల పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అధికారులు చేపట్టే ఇంటింటి సర్వేలో ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఉపాధి హామీ లబ్దిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వంటి పథకాలపై అధికారులు సర్వే జరుపుతున్నారని, అధికారులకు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహకరించాలని కొత్వాల అన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి ఆయా పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలు నిర్వహించి, లబ్దిదారులను ఎంపిక చేస్తారన్నారు. ఈ నెల 26వ తేదీ నుండి గుర్తించిన అర్హులైన ప్రజలకు, లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారన్నారు. సర్వే ప్రక్రియలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు, సర్వే అధికారులకు సహకరించి తమ వంతు సహకారం అందించాలని కొత్వాల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో తెలిపిన ఆరు గ్యారంటీలలో రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ గృహాలు మంజూరు వంటి పథకాలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు నిలవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ బి.వివేక్, మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఏపీఎం వి. రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు, వెలుగు సీసీ బి పద్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, గంధం నర్సింహారావు, పులి సత్యనారాయణ, రాపోలు ఆనంద్, దారా జాన్, ప్రేమ్ కుమార్, అజిత్, శ్రీనివాసరెడ్డి, వందరోజుల శ్రీను, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెల నగర్ స్థల లబ్ధిదారులకు న్యాయం జరగకపోతే వార్డు సభలను అడ్డుకోండి



*కొత్తగూడెం టౌన్, జనవరి 18 - ప్రభాతవార్త:* వెన్నెల నగర్ స్థల లబ్దిదారులకు న్యాయం జరగకపోతే వార్డు సభలను అడ్డుకోండని,ప్రభుత్వ స్థల లబ్దిదారులకు డ్రా ఎందుకని అధికారులను ప్రజాప్రతినిధులను నిలదీయాలని, స్థలం ఉన్న నిరుపేదలందరికీ ఐదు లక్షలు మంజూరు చేయాలని, ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభమవుతున్న వార్డు సభలలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారి పేర్లు ప్రకటించబోతున్నారని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. వార్డు సభల ద్వారా నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం ముందుకు పోవడం వార్షణీయంవని , అయినప్పటికీ ప్రభుత్వవే స్థలం ఇచ్చిన వెన్నెల నగర్ ప్రభుత్వ స్థల లబ్దిదారులను పట్టణంలోనే వీరు నిరుపేదలని తేల్చిందన్నారు. అలాంటప్పుడు వారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వడానికి అభ్యంతరమేంటని, వారిని డ్రాలో ఎందుకు వేయాలని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం మంత్రులు ప్రజాప్రతినిధులు నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ప్రకటన హాస్యాస్పదంగా కనిపిస్తుందని కేవలం మాటల గారడితో కాలం వెళ్ళదీసేలా కనబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు సభలలో 75 గజాల, 100 గజాల నిరుపేదలకు డ్రా లేకుండా ఇవ్వాలని వార్డు సభలను అడ్డుకోవాలని అధికారులను ప్రజాప్రతినిధులను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎవరి సమస్య పరిష్కారం కోసం వారే తిరుగుబాటు చేస్తే తప్ప పరిష్కరించేలా పాలకుల విధానాలు కనబడటం లేదని ఆయన అన్నారు. పట్టణంలో నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు అందకపోతే ప్రభుత్వ కార్యాలయాలు ముందు ఆందోళన కూడా సిద్ధం కావాలని ఆయన తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పీవీకే 5 లో కార్మిక సమస్యలను పరిష్కరించాలి



*కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో గని మేనేజర్ శ్యాం ప్రసాద్ ను శనివారం కలిసి చర్చించారు. గని మేనేజర్ ను కలిసే ముందు కార్మికుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా విధుల్లో చేరిన మహిళా ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కలిగిన రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేయాలనీ, మైన్ ఆవరణలో ఇంటర్నల్ రోడ్స్ వేయించాలని, బైక్లు, కార్లకు పార్కింగ్ షెడ్స్ నిర్మించాలని, కొత్తగా ఏర్పాటు చేసిన 5బి బోర్ హోల్ పంప్ ల వద్ద వర్కర్లకు రెస్ట్ షెల్టర్ నిర్మించాలని, తదితర సమస్యలపై గని మేనేజర్ తో చర్చించారు. ఈ సమస్యలు పురోగతి స్థాయిలో ఉన్నవని త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని గని మేనేజర్ హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, బాలు, సాంబమూర్తి, బోరింగ్ శంకర్, రామ్మోహన్ రావు, సీతారాం, శ్రీనివాస్, వై.శంకర్, కె. రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్ బ్రోచర్ ఆవిష్కరణ



*కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:* ఫిబ్రవరి 6, 7 ,8 ,9 తేదీలలో కొత్తగూడెం బ్యాడ్మింటన్ క్లబ్ హనుమాన్ బస్తీలో జరగబోయే గుజ్జుల సుధాకర్రెడ్డి మెమోరియల్ 10వ మాస్టర్స్ స్టేట్ లెవెల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్లో భాగంగా గౌరవనీయులు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం బ్రోచర్ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయిలో అట్టహాసంగా టోర్నమెంట్స్ నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని, టోర్నమెంట్స్ ఆర్గనైజర్స్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కే సావిత్రి, ట్రెజరర్ కే రమేష్ ,ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ రాసపెల్లి రాజేంద్రప్రసాద్, సాగర్ డిజిటల్ ప్రొప్రైటర్ శ్రీలక్ష్మీ, భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు రాజారాజకుమార్, శ్రీనివాస్, హస్సేన్, సుధాకర్, అస్లం, కొత్తగూడెం బ్యాడ్మింటన్ క్లబ్ సీఈవో విక్రమ్ జయ సింహ పాల్గొన్నారు

# ముమ్మరంగా రైతు భరోసా క్షేత్రస్థాయి పరిశీలన

*జూలూరుపాడు, జనవరి 18 - ప్రభాతవార్త:* మండలంలో రైతు భరోసా క్షేత్రస్థాయి పరిశీలన ముమరంగా కొనసాగుతుంది శనివారం మండల పరిధిలోని పడమటి నరసాపురం లో మండల వ్యవసాయ శాఖ అధికారి దీపక్ ఆనంద్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పరిశీలన కొనసాగుతున్నదన్నారు సాగుకు



యోగ్యం కాని భూములు పరిశీలిస్తున్నామని ఈనెల 21 23 తేదీలలో గ్రామసభలు ఉంటాయన్నారు గ్రామసభల ద్వారా రైతు భరోసా పేర్లు ప్రదర్శించడం జరుగు తుందన్నారు గ్రామ సభలో అభ్యంతరాలు ఏమైనా వచ్చినట్లయితే వాటిని పరిశీలిస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి గోపికృష్ణ సీనియర్ అసిస్టెంట్ బి . దేశ్ పాండే కార్యదర్శి బిహారిక జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు

# ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



చంద్రుగొండ ప్రభాతవార్త

ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ వైద్యులకు సూచించారు. శనివారం చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే సమయంలో చిన్నారులకు వేస్తున్న టీకాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం చిన్నారులకు వేస్తున్న టీకాల రిజిస్ట్రేషన్, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలను వేయించాలన్నారు. ఈ టీకాలు వేయించడం ద్వారా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎటువంటి రోగాలు కూడా వారికి దరిచేరవన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని విధాల వ్యాధులకు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే అన్ని రక్త పరీక్షలు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఓ బాలాజీ, సిహెచ్ఓ నాగభూషణం, మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజ, సూపర్వైజర్ బుజ్జమ్మ, ఏఎన్ఎం పుల్లమ్మ, ఆశా కార్యకర్తలు రుక్మిణి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు



అల్లపల్లి జనవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఇంద్రమ్మ రాజ్యంలో ఇంద్రమ్మ పాలనలో ప్రభుత్వ ఫలాలు ప్రభుత్వ పథకాలు అభివృద్ధి పనులు శనివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. అనంతరం స్థానిక రైతు వేదికలో తాసిల్దార్ శకుంతల అధ్యక్షతన జరిగిన సమావేశంలో 19 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం ఆర్ ఎఫ్ వికలాంగుల ఆర్థిక బరోస చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు ప్రజలకు మహిళలకు అభివృద్ధి పలాలు పథకాలు అందుతాయని ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో మహిళలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని నిరుపేదలు బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ గృహాలు ఆహార భద్రత కార్డులు అందజేస్తామని ప్రతి పేద కుటుంబా నికి సన్న బియ్యం అందే విధంగా చేస్తామని ప్రతి ఒక్కరు అధైర్య పడాల్సి న అవసరం లేదని వారు అన్నారు. ప్రతి ఒక్కరికి విడుతలవారీగా ప్రభుత్వ పథకాలు అందుతాయని క్షేత్రస్థాయిలో అధికారులు లబ్ధిదారులకు ఎంపిక జరుగుతుందని ప్రతి రైతుకు రైతు భరోసా కూడా అందుతుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎవరి కుటుంబంలోనైనా ఎవరైనా అనారోగ్య పాల అయితే మెరుగైన వైద్యం చేయించుకొని ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయనిధి చెక్కులను కూడా అందజేస్తుందని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామ నరసయ్య మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య పెనగట్ల పాపారావు మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శ్రీనాథ్ సుతారి కృష్ణ భరత్ ముప్పారపు రాము వీరభద్ర చారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ నగర్ పంచాయతీలో నీటి కష్టాలు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 18 - ప్రభాతవార్త:



మండలంలోని సంజయ్ నగర్ పంచాయతీలో వారం రోజులుగా మిషన్ భగీరథ నీళ్ళు రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరి ముఖ్యంగా సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులంతా సందడి చేసుడేమొ కానీ నీటి కోసం బోర్లు వున్న ఇంటి దగ్గర జనం క్యూ కట్టారు. ప్రజాపాలన దేవుడికెరకేమో గాని నీటీ కష్టాలు మాత్రం పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. సంవత్సర కాలంగా పాలకవర్గం లేక ఈ సమస్యను ఎవరికి చేప్పాలో ఎవరు తీరుస్తారో అని ఎదురు చుస్తున్నారు.ఇప్పటికైన పంచాయతీ ఎలక్షన్స్ నిర్వహించి ప్రజలకు కష్టాలను తీర్చాలని సంజయ్ నగర్ ప్రజలు కోరుకుంటున్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు



రుద్రంపూర్, జనవరి 18 - ప్రభాతవార్త:

కొత్తగూడెం టూ టౌన్ పరిధిలోని రుద్రంపూర్ ఏరియా వర్క్ షాప్‌లో సిబ్బంది అందరికీ ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా రుద్రంపూర్ టీ జంక్షన్ వద్ద సింగరేణి అధికారుల సాయంతో రోడ్డు వెడల్పు బుషెస్ క్లీనింగ్, అప్రోచింగ్ రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయడం గురించి రోడ్ యాక్సిడెంట్స్ నివారించకు ఏర్పాటు గురించి మాట్లాడడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



చంద్రుగొండ ప్రభాతవార్త

న్తందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పునస్కరించుకొని శనివారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు పూసం వెంకటేశ్వర్లు, కుంజా సావిత్రి, సహకార సంఘం డైరెక్టర్ కారం నరసింహారావు, పేసా కమిటీ చైర్మన్ వర్స వీరభద్రం, మాజీ డైరెక్టర్ ఆంగోతు లక్ష్మణ్, తూర్పాక పొన్నమయ్య, బండి మాధవరావు, బానోత్ బాలు, కుంజా గోపాలరావు, కనితి పుల్లయ్య, ఇరుప భద్రయ్య, పొడియం రాఘవయ్య, ఆంబోతు కిషన్, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# జాతీయ పోటీలకు వెళ్తున్న విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

ములకలపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:

రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీల్లో గొప్ప ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో సాదించి జాతీయ స్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీలకు ఎంపికై వెళ్తున్న ములకలపల్లి విద్యార్థి ఇనుకుర్తి ప్రణీత్‌ను శాసనసభ్యులు జారె ఆదినారాయణ అభినందించారు. జగన్నాథపురం గ్రామానికి చెందిన ఇనుకుర్తి రాము-యాసిన్ జహా దంపతుల తనయుడు ప్రణీత్‌ను ఆశీర్వదించారు. జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. త్వరలో నియోజకవర్గంలో 2 ఎకరాల స్థలంలో రైతులకు ప్రణీత్‌తో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తానని అందుకు ప్రణీత్ సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుదీర్, బాల అప్పారావు, గుంట్రు సాయి, సురభి రాజేష్, గిరి, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

# ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు





జూలూరుపాడు, జనవరి 18 - ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె పూడి క్రాస్ రోడ్ నందు గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరెం రామయ్య మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలను అమలు చేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన పేర్కొన్నారు. తెలుగుజాతి గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన తెలుగు ప్రజల పరిస్థితులను తెలుసుకొని వారికి కావలసిన మౌలిక వసతులను కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు మండలంలోని పాపకొల్లు వినోబా నగర్ కాకర్ల తదితర గ్రామాలలో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు రోకటి రంగారావు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మీ, పోలుదాసు కృష్ణమూర్తి, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, వడ్డే వెంకటనారాయణ, గుత్తా రమేష్, యలమద్ది సురేష్, పొదిల రామారావు, చలమల గోవిందు, సాయిని కృష్ణార్జునరావు, పెంటికల వీరబాబు, రాయపాటి వెంకటేశ్వర్లు, చిలుకూరి కోటేశ్వరరావు, తిరుమలరావు, చావా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలను పారదర్శకంగా నిర్వహించాలి: సీఈఓ నాగలక్ష్మీ

జూలూరుపాడు, జనవరి 18 - ప్రభాతవార్త:



మండలంలో నిర్వహిస్తున్న సర్వేలను పారదర్శకంగా నిర్వహించాలని జడ్పీసీఈఓ నాగలక్ష్మి పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని కుమ్మగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డు సర్వే ను ఆమె పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా రేషన్ కార్డు సర్వే పారదర్శకంగా ఉండాలన్నారు. సర్వే కార్యక్రమంలో ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి ఎంపీ ఓ తులసీరామ్ పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు ఉన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వగ్గెల పూజ

చంద్రుగొండ ప్రభాతవార్త

మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు వగ్గెల పూజ, ఓణీల అలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వంక నెంబర్ గ్రామంలో మండల టిడిపి నాయకులు సున్నం శోభన్, సత్యవతి దంపతుల, కుమార్తె నిహారిక ఓణీల అలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, బెండలపాడు మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, మండల రైతు సమన్వయ సమితి మాజీ ప్రధాన కార్యదర్శి నరుకుల్ల వాసు, మండల నాయకులు గాదె లింగయ్య, మండల యువజన ప్రధాన కార్యదర్శి పోషం హనుమంతరావు, బానోత్ రాజు కుమార్, కాక లక్ష్మయ్య, శ్రీరాం రమేష్, రామకృష్ణ, నాగరాజు, మండల రిపోర్టర్లు ఎస్కే జాఫర్, కుంజా వెంకటేష్, మల్లిపెద్ది నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు....

# రేషన్ కార్డుల మంజూరు తర్వాతే పథకాలు అమలు చేయాలి

**.ఇది ప్రజాపాలన ప్రభుత్వమా... పైరవీకారుల పాలనా?సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట**

బోనకల్: ప్రభాతవార్త,,

నిరుపేదల కల రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు నేరవేర్చాలని, రేషన్ కార్డుల మంజూరు తర్వాతే పథకాలు అమలుచేయాలని, రేషన్ కార్డుల సర్వే లిస్టు ప్రజాపాలన ప్రభుత్వానిదా? లేక పైరవీకారులదా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో వేలాది మంది దరఖాస్తు చేసుకొని, సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలను అధికారులకు వెల్లడించారన్నారు. 22 గ్రామ పంచాయతీలలో రేషన్ కార్డుల సర్వే చేస్తున్న




పంచాయతీ కార్యదర్శుల వద్ద ఉన్న జాబితాలో సగానికి సగం మాత్రమే ఉన్నాయని అన్నారు. ఆ జాబితా కూడా ఏ సమయంలో, ఏ ప్రభుత్వం సేకరించిన వివరాలలో అధికారులు కూడా తెలపలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తాయని ఎదురుచూస్తున్న యువజంటలకు, నిజమైన అర్హులకు చివరకు నిరాశ మిగిలిందని అన్నారు. దీంతో పాటు ప్రభుత్వం అందించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హత ఉండాలంటే రేషన్ కార్డు ప్రామాణికంగా ప్రభుత్వ నిబంధన ఉందని అన్నారు. జనవరి 26న ప్రభుత్వం ఇచ్చే 4 పథకాలు నిజమైన అర్హులకు అందుతాయనే నమ్మకాన్ని ప్రజల్లో పోగొట్టుకుంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజలు అడిగే ప్రతి ప్రశ్నకు జవాబుదారీగా ఉండాలని కోరారు. రేషన్ కార్డులకు మంజూరు చేయకుండా పథకాలు అమలు చేస్తే నిజమైన అర్హులకు తీరని నష్టం జరుగుతుందని, ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, నాయకులు వంగాల కృష్ణ, గుంపుల జయరాజు, రెడ్డిమల్ల సంఘమేశ్వరరావు, నిడిద శ్రీనివాసరావు, వంగాల రామచంద్రరావు, ఏఐవైఎఫ్ నాయకులు జి మనీష్, వై గిరి తదితరులు పాల్గొన్నారు. +




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ



ముదిగొండ ప్రభాతవార్త జనవరి 18.

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో శనివారం నేల కొండపల్లి ఎక్సైజ్ వారి ఆధ్వర్యంలో గౌడ కులస్తులకు కల్లు గీస్తున్న గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ పసుపులేటి లక్ష్మీ దేవేంద్రం చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కిట్లు గీత కార్మికుల రక్షణకు దోహదపడతాయని ప్రభుత్వం భావిస్తోందన్నారు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులకు ఈ రక్షణ కవచాలు ఎంతో మేలు చేకూరుస్తాయని అన్నారు. అనంతరం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు ట్రైనర్స్ ఆలూరి కోటయ్య నోముల వెంకన్న మొక్క నాగేశ్వరరావు వంగా పవన్ మరికంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలతో 50 మంది గీత కార్మికులకు ట్రెనింగ్ ఇచ్చి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, న్యూ లక్ష్మీపురం కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు గడ్డం కుమారస్వామి పలు సొసైటీల అధ్యక్షులు మరియు కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# దోచుకునే కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రీకారం

**జిల్లాలో రాజ్యాంగ పదవులు లేని వారికి ప్రోటోకాల్**

**విలేకరులసమావేశంలో ఎమ్మెల్సీ తాత మధు**

మధిర జనవరి 18 ప్రభాతవార్తా

రాష్ట్రంలో ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రజాపాలనను కొనసాగిస్తున్నామని చెప్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు నాయకులు దోచుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధు విమర్శించారు. శనివారం మధిరలో అంబేద్కర్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, నాయకులు రావూరి శ్రీను, మొండితోక జయాకర్, కనుమూరు వెంకటేశ్వర్లు లతో కలిసి నివాళులర్పించిన ఆయన పట్టణంలోని అబ్బూరి సంధ్యారాణి నివాస గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల హామీని ఇచ్చి



అధికారంలోకి వచ్చిందని, ఏడాది పూర్తయిన నేటికీ హామీల అమలులో చిత్తశుద్ధి కనిపించని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత వాగ్దానాలకు,అవినీతికి మారుపేరని, ఇదే రీతిలో రాష్ట్రంలో ప్రభుత్వంలోని పెద్దలు వారి అనునాయులు పెద్ద ఎత్తున అక్రమాలకు దందాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతు రుణమాఫీ పై ఆర్థిక శాఖ మంత్రి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన సొంత గ్రామంలో రైతుల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజ్యాంగేతర శక్తులకు, రాజ్యాంగం ప్రకారం పదవులు లేని వారికి అధికారులు ప్రోటోకాల్ ఇస్తూ అందలమెక్కిస్తున్నారని విమర్శించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని పేదలకు భరోసాను, రైతు భరోసాను అందజేయాలని డిమాండ్ చేశారు. ఆత్కూరు గ్రామంలో టిఆర్ఎస్ నాయకుడు స్వర్గీయ అబ్బూరి రామకృష్ణ పేరుతో ఏర్పాటు చేసిన సర్కిల్ ను తొలగించడం పై తీవ్రంగా స్పందించిన ఆయన, తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేబినెట్ ర్యాంక్ కలిగిన మంత్రితో తిరిగి ఆ గౌరవాన్ని కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ఫీల్డ్ సర్వేలో మండల అధికారులు

ముదిగొండ ప్రభాతవార్త జనవరి 18

ముదిగొండ మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు కొత్త పథకాలు గురించి ఫీల్డ్ సర్వే జరుగుతుండడంతో సర్వే సమగ్రంగా నిర్వహిస్తున్నారా లేదా అని చిరుమర్రి,న్యూ లక్ష్మీపురం, సువర్నాపురం తదితర గ్రామాల్లో రైతు భరోసా,వ్యవసాయ భూములను,వెంచర్లను పర్యవేక్షిస్తూ ఫీల్డ్ సర్వే ని పరిశీలించిన తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి,మండల వ్యవసాయాధికారి వేణు యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెరిఫికేషన్లో భాగంగా అధికారులు ఇండ్లకు సర్వే కోసం వస్తారని.. గ్రామ ప్రజలు అందుబాటులో ఉండాలని సూచిస్తున్నారు. గ్రామ కార్యదర్శి ద్వారా ప్రజలకు ఇప్పటికే సమాచారం తెలియజేసినట్లు తెలిపారు. వారి వెంట ఏఈఓ లిఖిత,గ్రామ పంచాయితీ సెక్రటరీలు తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి

మధిర జనవరి 18 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధినేత స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని శనివారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి. పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో మధిర టౌన్ లో అంబేద్కర్ సెంటర్, తెలంగాణ తల్లి విగ్రహం ప్రాంతం, జిలుగుమాడు గ్రామంలో పలుచోట్ల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బంజారా కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మల్లాది హనుమంతరావు, చేకూరి శేఖర్ బాబు, మేడేపల్లి రాణి, వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, వీరమాచినేని నాగ సులోచన, వంగాల రామకోటి,టౌన్ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు పేద బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సమాన సముచిత న్యాయం నక్కొందుకు ఎన్టీఆర్ చేసిన కృషి నేటి పాలకులకు మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్టీఆర్ వర్ధంతి జయంతి



వేడుకలను అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతిలో అన్నదానం

బోనకల్ : ప్రభాతవార్త,,

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు29వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని సీతా నగరం (పాలడుగు )గ్రామంలో వనమా. నాగేశ్వరరావు, హరిబాబు సహకారం తో సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముందుగా పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు గుడారి. వెంకయ్య,బుర్రి. అమీద్ బాబు నల్లమోతు నాగేశ్వరరావు, వెంగల ముత్తయ్య ,శ్రీకాంత్, బొల్లం శీను, వెంకటేశ్వరరావు, నంబూరి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

మధిర జనవరి 18 ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా పాలేరులో గల జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశం కొరకు మధిర టీవీఎం ఉన్నత పాఠశాలలో ఈరోజు నిర్వహించినటువంటి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా మండల ఎంఈఓ వై ప్రభాకర్ తెలిపారు.ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో మధిర టీవీఎం సెంటర్ నందు 155 మంది విద్యార్థులకు గాను 124 మంది హాజరు కాగా 31 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.



చీఫ్ సూపరింటెండెంట్ మేడేపల్లి శ్రీనివాసరావు, సెంటర్ అబ్జర్వర్ టీ.జ్యోతి, ఎగ్జామ్ బ్రాంచ్ నిర్వాహకులు విశ్వనాదం పాల్గొన్నారు.

# మీ సంక్షేమం... మా భాధ్యత...

**-ఆయుధాలను,అజ్ఞాతాన్ని వీడండి...జనజీవన స్రవంతిలో కలవండి**

**-అరణ్యవాసం వీడండి.. పునరావాసం పొందండి..**

**-జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



*చర్ల, ప్రభాతవార్త :*

చర్ల పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు గత సంవత్సర కాలం నుండి లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల కుటుంబాలు మరియు జిల్లా నుండి అజ్ఞాతంలో ఉన్న వారి కుటుంబాలతో శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగానే చత్తీస్గడ్ రాష్ట్రం,సుక్మా జిల్లా ఎర్రపల్లి శిశిది కి చెందిన 22 మంది మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యులు శనివారం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన వారికి అందిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ 22 మంది మిలీషియా సభ్యులు లొంగిపోవడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్‌లు హాజరయ్యారు.గత సంవత్సర కాలంలో లొంగిపోయిన 36 మంది మావోయిస్టు పార్టీ సభ్యుల కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేసారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన వారికి అందిస్తున్న ప్రతిఫలాలను వెంటనే వారికి అందేలా పోలీస్ శాఖ బాధ్యత తీసుకొని పనిచేస్తుందని తెలిపారు.గత సంవత్సరంలో జిల్లా నుండి మావోయిస్టు పార్టీలో వివిధ కేడర్లలో అజ్ఞాత జీవనాన్ని గడిపి జిల్లా పోలీసులు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై 36 మంది సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలియజేసారు.ఇంకా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అజ్ఞాత జీవితాన్ని గడుపుతున్న వారు కూడా లొంగిపోయి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవనాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ విద్య, వైద్యం,రవాణా సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తుందని అన్నారు.జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తూ అక్కడ చదువుకునే యువత ఉద్యోగాలు సాధించే విధంగా మరియు వారికి అవసరమైన సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రధానంగా వారు ఎదుర్కొంటున్న కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు విషయంలో జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అట్టి సమస్యను అతిత్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేస్తామని అన్నారు.అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత సిపిఐ మావోయిస్టులకు ఎవ్వరూ సహాయ సహకారాలు అందించవద్దని కోరారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న లొంగిపోయిన సభ్యులు మరియు వారి కుటుంబాలకు ఏర్పాటు చేసిన సహపంక్తి విందులో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన చర్ల సీఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్,ఎస్సై నర్సిరెడ్డి మరియు పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులకు విశాలంగా డార్మెటరి,డైనింగ్‌హాల్ డిజైనింగ్ చేశాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ఇంటిని మరిపించే విధంగా గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడానికి పిల్లలకు విశాలంగా ఉండే విధంగా డార్మెటరీ, డైనింగ్ హాల్ ప్రత్యేక డిజైనింగ్ ద్వారా నిర్మాణం చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర మరియు బాలికల ఆశ్రమ పాఠశాలలు మరియు గ్రంథాలయమును ఆయన సందర్శించి, ప్రత్యేక డిజైనింగ్ ద్వారా నిర్మాణం చేపట్టే డైనింగ్ హాల్, డార్మెటరీ గ్రంథాలయంలో పాఠకులు కూర్చొని చదివే విధంగా రూమ్ ల నిర్మాణం కొరకు ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా డార్మెటరీ మరియు డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టడానికి ప్రత్యేకంగా హైదరాబాదు నుండి డిజైనింగ్ చేయడానికి డిజైనర్లను తీసుకురావడం జరిగిందని, వారి సమక్షంలో డైనింగ్ హాల్, డార్మెటరీ, గ్రంథాలయంలో పాఠకులు చదవడానికి కూర్చునే హాలు కొరకు ఎంతవరకు స్థలం కావాలో పరిశీలించి పాఠకులకు, పిల్లలకు ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా కూర్చొని భోజనాలు చేసే విధంగా మరియు రాత్రిపూట ప్రశాంతమైన వాతావరణం లో పడుకునే విధంగా డార్మెటరీ డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలని, ఈ కొత్త తరహా డైనింగ్ హాల్ డార్మెటరీ పిల్లలకి అనుగుణంగా ఉంటే అన్ని పాఠశాలల్లో ఇదే తరహా డైనింగ్ హాల్ డార్మెట్రీలు నిర్మాణం చేపడతామని అన్నారు. అలాగే భద్రాచలంలోని గ్రంథాలయంలో కూడా పాఠకులు విశాలంగా కూర్చొని చదువుకునేలా హాలు కూడా నిర్మాణం చేపడతామని అన్నారు. అనంతరం కెసిఆర్ కాలనీలోని గ్రామపంచాయతీ ద్వారా నడపబడుతున్న నర్సరీని సందర్శించి ప్రజలకు అవసరమయ్యే మొక్కలు పెంచాలని, వివిధ రకాల పండ్ల మొక్కలు, మునగ చెట్లు, వెదురు మొక్కలు పెంపకం చేపట్టాలని నర్సరీ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో అశోక్ కుమార్, డి ఈ హరీష్, టీఎస్ శ్రీనివాస్, జిపిఈఓ శ్రీనివాస్, ఏపీఎం అపర్ణ, హెచ్‌ఎంలు వెంకటేశ్వర చారి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనస్సులో చెరగని ముద్ర వేసుకున్న ఎన్‌టీఆర్

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



కూనవరం రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యుడు డా. తెల్లం వెంకటరావు హాజరై మాట్లాడుతూ .. ఎన్‌టీఆర్ చేసిన అనేక సంక్షేమ పథకాలు గిరిజన దళిత బిసి వర్గాలు మహిళలకు చేరువయ్యాయని అయినా ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. మండల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల యొక్క కష్టాలు పోగొట్టి అన్ని శాఖలు ఒక దగ్గరకు తీసుకొచ్చి ప్రజలకు సమస్య పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. అందుకనే ప్రజల మనస్సులో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం , కోనేరు రాము , అడుసుమల్లి జగదీష్ రావు, చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కొర్లపాటి రాము, దేసప్పా, భద్రాచలం సొసైటీ అధ్యక్షులు అబ్బినేని శ్రీనివాసరావు, తాళ్లూరు చిట్టిబాబు, దాసయ్య, టి.శ్రీనివాసరావు, రేపాక రాంబాబు, తాత సీత, గౌతమి అచ్యుతరావు, పోటు వెంకటేశ్వర్లు, కొడాలి వెంకటేశ్వర్లు, రాంబాబు, కొడాలి చంటి, కొండవీటి అశోక్ కుమార్, తుము శ్రీను, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దేదీప్యమానంగా మ్యూజియంలో సెల్ఫీపాయింట్‌లను తీర్చిదిద్దాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



మ్యూజియం సందర్శించడానికి వచ్చే పర్యాటకులకు రాత్రిపూట విద్యుత్ కాంతులతో వెదజల్లేలా ముఖ్యంగా పర్యాటకులు సెల్ఫీలు దిగే చోట తప్పనిసరిగా ఫోకస్ లైట్లు అమర్చాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం రాత్రి ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం సందర్శించి మ్యూజియంలోని పాతకాలపు గృహాలు మరియు ప్రాంగణము చుట్టు సెల్ఫీ పాయింటు క్రీడా స్థలాలలో ఏర్పాటుచేసిన విద్యుత్ లైట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటకులు మ్యూజియం సందర్శించినప్పుడు తప్పనిసరిగా సెల్ఫీలు దిగడానికి పాతకాలపు వస్తువులు చూడడానికి కుతూహల పడతారని దానికి తగ్గట్లు విద్యుత్ దీప అలంకరణ ఉండాలని అన్నారు. మ్యూజియం చుట్టూ మల్టీ కలర్ లైట్లు ఏర్పాటు చేయాలని, అలాగే పిల్లలకు మైండ్ సెట్ కి సంబంధించిన క్రీడల పరికరాలు అమర్చాలని, స్వాగత ద్వారా పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పర్యాటకులు తీసుకొని వచ్చే వాహనాలను పార్కింగ్ ప్లేస్ గా తయారు చేయాలని, దేవస్థానం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో అందంగా డిజైన్ చేసి ట్రైబల్ మ్యూజియం బోర్డు రాయించాలని మరియు మ్యూజియంలోపల ఖాళీగా ఉన్న ప్రదేశం లో కల్చరల్ ప్రోగ్రామ్స్ సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున అక్కడ కూడా మల్టీ కలర్ లైట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ దీప అలంకరణ ఏర్పాట్ల విషయంలో అశ్రద్ధ చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎమ్ఓ రమణయ్య, ఏటీడీఓ అశోక్ కుమార్, డి ఈ హరీష్, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం నిర్వాహకుడు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయస్థాయికి ఎదగాలి

**- క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*పాల్వంచ టౌన్, జనవరి 18 - ప్రభాతవార్త:*

గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్రీడాకారులకు సూచించారు. పాల్వంచ పట్టణ డిగ్రీ కళాశాల గ్రౌండ్లో నిర్వహించిన కోకో ,కబ్బాడి , ఆటలలో గెలుపు పొందిన విజేతలకు బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ మాట్లాడుతూ... కాలేజీకి ప్రహరీ గోడ ఇతర సమస్యలు ఎమ్మెల్యేగా దృష్టికి తీసుకువచ్చారు . జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జీతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. ..ఈ కార్యక్రమంలో పాల్వంచ తాసిల్దార్ వివేక్, లెక్చరర్స్, సిపిఐ జిల్లా కార్యదర్శి యస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ నాయకులు మన్నెం వెంకటేశ్వరరావు, విజయ్, ముత్యాల కిరణ్ కుమార్, గిరి, యాకయ్య, ఆదినారాయణ , రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.



# రఘునాథపాలెం ఎంపీడీవో ఆఫీస్ ఎదుట సిపిఎం నిరసన

## అర్హులైన పేదలందరికీ 12వేలు పథకం వర్తింప చేయాలి. సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి



*రఘునాథ పాలెం జనవరి 18 ప్రభాతవార్త*

మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలో రైతు భరోసా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల పథకం అర్హుల జాబితా ప్రకటనలో నిరుపేద వ్యవసాయ కూలీలకు స్థానం లేకుండా పోయిందని,సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి విమర్శించారు. శనివారం వ్యవసాయ కూలీలతో కలిసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి వి, అశోక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మండలంలో వ్యవసాయ కూలీలు వేలాదిమంది పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని కానీ అమల్లోకి వచ్చేనాటికి ఊరికి 20, 30 పేర్లు మాత్రమే అర్హత పేర్లుగా ప్రకటించారని వారన్నారు. ఉపాధి హామీ పథకం పని దినాలను సాకుగా చూపెడుతూ అర్హులైన కూలీలందరును ఈ పథకం నుండి అనర్హతగా మార్చారని వారన్నారు. జింకల తండ గ్రామంలో సెంటు భూమి కూడా లేని నిరుపేదలను ఈ పథకంలో చేర్చలేదన్నారు. దీనిపై అధికారులు అడగ ఉపాధి హామీ పనులు మీరు చేయలేదని సమాధానం ఇస్తున్నారన్నారు. కానీ ఆ గ్రామంలో పేదలందరికీ ఉపాధి హామీ కార్డులు ఉన్నాయి. ఉపాధి పనులకు చేశారని,కానీ వాళ్లకి ప్లే స్లిప్పులు ఇవ్వలేదన్నారు. కానీ వారు పనులు చేసి ఉన్నారని తెలియజేశారు. గత సంవత్సర కాలంగా వాళ్ళ చేసిన పనుల యొక్క రోజుల యొక్క జాబితా ప్రకటించమని అడిగితే మా వద్ద లేదని బుకాయిస్తున్నారని వారు విమర్శించారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగి ఉన్నప్పటికీ వారిని జాబితాలో చేర్చకపోవడం ముమ్మాటికి సరైన పద్ధతి కాదని అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని వారన్నారు. స్థానిక వ్యవసాయ మంత్రి ఈ సమస్యపై దృష్టి సారించి జరుగుతున్న తప్పులను సవరించి అర్హులైన పేదలందరికీ పథకాన్ని అమలయ్యే విధంగా చూడాలని కోరారు. భవిష్యత్తులో ఈ సమస్య పైన ఆందోళన పోరాటాలు చేయనున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూచిపూడి నరేష్, షేక్ రహీం, మైబు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి 29వ వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 18 ప్రభాత వార్త*



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆకార బావి సెంటర్ లో పెనుగొండ ఉపేందర్ వారి మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడంజరిగింది అనంతరం గత వంద రోజులుగా కాల్వ ఒడ్డు ప్రాంతంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ నిర్వహకుడు నల్లమల్ల రంజిత ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కూరపాటి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆశాజ్యోతి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అన్నారు ఆయన చేపట్టిన బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారన్నారు ఆ బాటలోనే ఈరోజు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పయనించడం వల్లనే తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి చెరవేగంగా చెందుతుందని తద్వారా తెలుగు రాష్ట్రాలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీని ఎన్టీ రామారావుది మర్చిపోలేరు అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గగుత్తా సీతయ్య వడ్డం విజయ్ పెనుగొండ ఉపేందర్ గుండెపిండి నాగేశ్వ రావుసానబోయిన శ్రీనివాస్ గౌడ్ తలపనేని జయరాం నా గండ్ల మురళిమేకల సత్యవతి తాళ్లూరి శ్రీనివాస్ కందిబండ నరసింహారావు బాతరాజు కనకయ్య రాటకొండ అశోక్ ఎస్వీ రమణ తాడిశెట్టి స్వాతి రంగిశెట్టి మంగమ్మ సౌలం లావణ్య వాడపల్లి బిక్షపతి తదితరులు ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు

## ఎన్టీఆర్‌కు ఘన నివాళ్ళులు మేయర్

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 18 ప్రభాత వార్త*

స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి.. సందర్భంగా ఖమ్మం నగరంలోని శ్రీనివాస నగర్ కూడలి నందు ఏర్పాటుచేసిన విగ్రహాన్ని ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ రామబ్రహ్మంగార్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కథానాయకుడిగా, ప్రజానాయకుడిగా తెలుగు ప్రజల హృదయాలలో చెరగని స్థానం సొంతం చేసుకున్న ఆ మహానీయునికి ఘన నివాళులు. అర్పించిసారు. కొత్త నాయకుని తయారు చేసిన వ్యక్తి ఎవరంటే ఎన్టీఆర్ గారు అట్టడుగు వర్గానికి రాజకీయాన్ని రాజకీయాల్లోకి తీసుకొచ్చి రాజకీయం నేర్పింది ఎన్టీఆర్ గారు ప్రజలకి ఆ రోజు ఈ సంక్షేమ కార్యక్రమాలు మీద ఎటువంటి అవగాహన లేనప్పుడు మరి పేద ప్రజలకి కనీసం భోజనం పెట్టే పరిస్థితి ఉండాలి అని చెప్పి కిలో రెండు రూపాయలు బియ్యం తీసుకువచ్చిన వ్యక్తి. ప్రపంచవ్యాప్తంగా తెలుగువాళ్ళు ఎక్కడున్నా ఎన్టీఆర్ జయంతిని ఎన్టీఆర్ వర్ధంతిని ఎవరికి వాళ్లు స్వచ్ఛందంగా ఏ దేశంలో అయినా ఏ రాష్ట్రంలో ఉన్న ఏ పార్టీలో ఉన్న కార్యక్రమాల్లో ఎన్టీఆర్ అభిమానులుగా నివాళులర్పించేటటువంటి పరిస్థితి మనందరం చూస్తామన్నారు. ఈ కార్యక్రమనికి ఆహ్వానించిన అందరికి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ధనాల కొండయ్య పేరయ్య,పాలడుగు.పాపారావు ముండాదవు. రామకృష్ణ, రమణ. రవి, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయండి

### యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి రామయ్య పిలుపు

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 18 ప్రభాత వార్త*

రాష్ట్రంలో 19న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో( పేరాల కట్టయ్య భవనంలో) తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రెండో రాష్ట్ర మహాసభలను యూనియన్ గౌర అధ్యక్షులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య గారు ప్రారంభిస్తారని వారు ఒక ప్రకటనలో తెలిపారు, మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులు పట్టణాల పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు చట్ట ప్రకారం పాలకులు వేతనాలు ఇవ్వటం లేదని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి రామయ్య ఆరోపించారు ఈ మహాసభలకు ముఖ్యవక్తులుగా టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న, టి యు సి ఐ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, పాల్గొని ప్రసంగిస్తారు కావున కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిరామయ్య కోరారు వివిధ మున్సిపాలిటీలలో కార్మికులకు పొందుతున్న వేతనాల్లో నేడు పెరుగుతున్న ధరలతో బ్రతకటం గండం గా ఉందని మున్సిపాలిటీలలో బడ్జెట్ లేదని నేపంతో సకాలంలో వేతనాలు ఇవ్వటం లేదని వారు ఆరోపించారు అదే కాదు అత్యంత అపరిశుభ్రమైన పనులలో మునిగితేలుతున్న కార్మికులకు భద్రత లేదని వారికి కూడా చట్టబద్ధమైన హక్కులు పరిమినెంట్ కార్మికుడితో పాటు కాంట్రాక్ట్ కార్మికుల కూడా కార్మిక చట్టాలను వర్తింపచేయాలని వారి కోరినారు . ఈ రాష్ట్ర మహాసభలో కార్మిక సమస్యలు చర్చించుకొని భవిష్యత్తు ఉద్యమం అడుగులు వేయడం కోసం జరిగే మహాసభ నిజవంతం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమాలు టి యు సి ఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, ఏరియా అధ్యక్షులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, మున్సిపల్ వర్కర్ నాయకులు దున్న గురవయ్య, కిన్నెర నారాయణ, కాంతయ్య, ధర్మయ్య, పార్థు, వీరబాబు, సావిత్రి, సరస్వతి, మోహన్, మల్సూర్, యుగంధర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు



## 19వ డివిజన్ లో రేషన్ కార్డుల సర్వే

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 18 ప్రభాత వార్త*



ఖమ్మం నగరంలోని 19 డివిజన్ మెయిన్ రోడ్ లో కొత్త రేషన్ కార్డ్ సర్వేయర్లతో కలిసి 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ గారు దగ్గర ఉండి సర్వే చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అనిషా, కళ్యాణి, రేష్మ, కృష్ణవేణి, పాషా, బాలా, శివరాం, అజయ్, దుర్గా, శ్యామ్, లక్కీ, గణేష్, నవీన్, డేవిడ్, సజ్జ రాము మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న చిరు అభిమానుల మెగా షోఖి ఆటకావాలా పాట కావాలా

*ఖమ్మం కల్చ రల్ జనవరి18 ప్రభాత వార్త:*



మొగిలి ఎంటర్టైన్మెంట్స్ వారి ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం నందు మెగాస్టార్ చిరంజీవి నటించిన సినిమాల్లోని పాటలు మరియు డాన్సులతో కూడిన కార్యక్రమంఖి ఆట కావాలా పాట కావాలా. మెగాస్టార్ చిరంజీవి 156 సినిమాల్లోని 537 పాటలకు గాను 24 వేల సరికొత్త స్టెప్పులతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ ప్రముఖ న్యాయవాది జెల్లా లక్ష్మీనారాయణ, కార్యక్రమ అడ్వైజర్ ప్రముఖ రచయిత దర్శకులు కొత్తపల్లి శేషు కలిసి కర పత్రాని ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు ఎస్ వి రమణ, మూడు ఇంటర్నేషనల్ రికార్డ్ హోల్డర్ వంజా మాలతి నాయుడు, ట్రెడిషనల్ సింగర్ నాగ స్వర్ణ శ్రీ, మెలోడీ క్వీన్ వరంగల్ సంధ్య, ప్రముఖ సింగర్ అండ్ యాంకర్ రామారావు కావేరి మెగాస్టార్ పాటలు తో అలరించనున్నారు. అలాగే మెగాస్టార్ సినిమాల్లోని పాటలకు రూతులూగించే డాన్లను సంతోష్ డాన్సర్ అకాడమీ బృందం మరియు చిరంజీవి డూప్ డాన్స్ హంగామా నిర్వహిస్తున్నట్లు ప్రముఖ కమెడియన్ మొగిలి గుణ కర్ తెలిపారు. ప్రత్యేక ప్రదర్శనగా మాస్టర్ గుణ, లహరి ప్రియ నృత్య ప్రదర్శన. కార్యక్రమం లో మీడియా కోఆర్డినేటర్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ నాగసాయి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ పేరు నవీన్ ప్రముఖ జానపద గాయకుడు కోదాడ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. కావున ప్రేక్షకులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




# ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

**- సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు**

**- మణుగూరు ఏరియా పీకేఓసీ-2 అవగాహన సదస్సులో డీఎస్పీ రవీందర్‌రెడ్డి**



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :* ప్రతిఒక్కరు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సు కలిగిఉండాలని, అతివేగంగా, అజాగ్రత్తగా, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపరాదని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గనిలో రోడ్డు భద్రతావారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వెహికిల్ ఇన్సూరెన్స్ కూడా కలిగిఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు సీటుబెల్టు ధరించాలన్నారు. ప్రతిఒక్కరు కుటుంబంపట్ల, సమాజంపట్ల బాధ్యతగా ఉండి డ్రైవింగ్ చేయాలని తద్వారా రోడ్డు ప్రమా దాలు నివారించవచ్చున్నారు. ఎవరైనా రోడ్డు ప్రమాదభారిన పడితే వెంటనే పోలీసులకు, 108కు సమాచారం అందించాలన్నారు. అవకాశం ఉంటే సమీపంలోని ఆస్పత్రికి తరలించి సహాయపడాలన్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, సీఐ సతీష్‌కుమార్, ఎంపీఐ వెంకటపుల్లయ్య, ఎస్సైలు మేడా ప్రసాద్, ఓసీ-2 ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20వరకు లబ్ధిదారుల ఎంపిక వెరిఫికేషన్

**- మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :*



రాష్ట్రప్రభుత్వం అమలుచేయబోయే రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం వెరిఫికేషన్ నిర్వహించడం జరుగుతుందని మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి తెలిపారు. ఆయన శనివారం మణుగూరు మండలంలో వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20వరకు వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీవల నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వేలో ఎవరైతే రేషన్‌కార్డులేదని సమాచారం ఇచ్చారో వారి లిస్టు రాష్ట్రప్రభుత్వం ద్వారా పొంది వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఇంటింటి సర్వేలో పాల్గొని రేషన్‌కార్డు లేదని సమాచారం ఇచ్చినా కూడా పైనుంచి వచ్చిన లిస్టులో అర్హులై ఉండి మీ పేరు లేకుండా ఈ నెల 23వ తేదీలోపు స్థానిక తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో కుటుంబసభ్యుల ఆధార్‌కార్డు జిరాక్సులను సమర్పించినచో వారి వివరాలను ప్రభుత్వానికి సమర్పించి రేషన్‌కార్డు మంజూరు కోసం తగుచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :*



సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం హెడ్‌ఆఫీసు నందు డీజీఎం(సివిల్) ఆర్.సతీష్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఇఫ్టూ రాష్ట్ర నాయకులు ఎస్డీ నాసర్‌పాషా తెలిపారు. 2024వరకు పీఎఫ్ వివరాలు కూడా అందజేయాలని గైర్హాజరు కార్మికులకు విధిస్తున్న పెనాల్టీలను రద్దుచేయాలని, ప్రతి నెలా 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. మిడిదొడ్ల నాగేశ్వరరావు, నల్లా రమేష్, సంజీవరావు, నాగార్జున, ముత్యాల రావు, రవి, మల్లేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం రాష్ట్రమహాసభల పోస్టర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :*



మణుగూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయం శ్రామికభవన్ నందు శనివారం సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారపోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, పిట్టలనాగమణి, గోరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డి వెంకటేశ్వర్లుకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగని మేనేజర్‌గా పనిచేసి బదిలీపై మణుగూరుఓసీకి వెళుతున్న సందర్భంగా బైరెడ్డి వెంకటేశ్వర్లును శనివారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువ, ఆయన పుష్పగుచ్ఛం అందజేసి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, పవన్‌కుమార్, వెంకటేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :*



మణుగూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని టీడీపీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, బచ్చుల భారతి, మల్లిడి లోకేష్, మద్దెల భద్రయ్య, పూర్ణచందర్‌రావు, ఆది, కేశవరావు, సుధాకర్, యార్లగడ్డ రాజా, విజయ్‌కుమార్, వెంకటప్పయ్య, లాలయ్య, అడపా వెంకన్న, చావా శ్రీదేవి, రమ, ఆదిలక్ష్మి, వరలక్ష్మి, నాగేశ్వరరావు, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సోమేశ్వర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :* మణుగూరు మండలం పగిడేరు అడవుల్లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు మణుగూరు పోలీసులు శనివారం తెలిపారు. మణుగూరు ఎస్సై రంజిత్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు దాదాపు 20రోజుల క్రితం మృతిచెంది ఉండవచ్చునని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## రామమందిర నిర్మాణానికి విరాళం

*అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 18.*



మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో రామమందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, గ్రామంలో ఎన్నో ఏళ్లుగా రామాలయం నిర్మించాలనే గ్రామస్తులకళ ఇన్ని ఏళ్లకు నెరవేరుతుందని నిర్మాణ పనులలో గ్రామస్తులు అందరిని భాగస్వాములు కావాలని గుడి కమిటీ పిలుపును అందుకున్న గ్రామ నివాసి వాస్తు రంగంలో గీళీత దేశంలో డాక్టరేట్ తీసుకొని వాస్తు సామ్రాట్, వాస్తు పూర్ణ, వాస్తు రత్న, అనేక అవార్డులను అందుకుని తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని మొండికుంట గ్రామ పేరును ఖండంతరాలు దాటిస్తున్న పదిరావూరి శ్రీనివాస చారి వారి కుటుంబ సభ్యులతో వచ్చి నిర్మాణం జరుగుతున్న రామ మందిరం వద్ద రామ మందిర కమిటీ సభ్యులకు ఆలయ నిర్మాణానికి తనవంతుగా 50,116 రూపాయలను అందించడం జరిగింది అని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ మందిరం నిర్మాణ కమిటీ సభ్యులు గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన పదిరావూరి శ్రీనివాసచారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం.

*పినపాక ప్రభాత వార్త, జనవరి 18.*

టిడిపి మండలాధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి వేడుకలను ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం కేంద్రంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మాభిమానానికి నిలువెత్తు రూపంగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఎన్ టి రామారావు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు రూపొందించి పారదర్శకంగా అందించిన ఘనత ఎన్టీ రామారావుకి దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొంపెల్లి నాగేశ్వరరావు, కొడిరెక్కల సత్యం, వీర మోహన్ రావు, రాయపురెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని జానంపేట గ్రామంలో నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి వేడుకలు ఆ పార్టీ సీనియర్ నాయకులు ధర్మరాజుల శంకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర నాయకులు పాకాల పాటి వెంకటేశ్వరరావు(పెద్దబ్బాయి) హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు చందా మధు, మహబాద్ పార్లమెంట్ నాయకులు మెదరమెట్ల శ్రీనివాస్, గ్రామ శాఖ నాయకులు కొత్తూరు శ్రీనివాస్ వెంకన్న చౌదరి, ప్రతాపరెడ్డి గంటా శ్రీరామ్, దశరథం అంగోత్ హరీష్, శ్రీకాంత్ నాయకులు గ్రామ పెద్దలు టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## చలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయండి

*వైరా, జనవరి18,ప్రభాతవార్త:*

వైరాలో ఉద్యమకారుల సమావేశంలో మాదినేని సత్యనారాయణ పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు 19న ఆదివారం మానుకోట పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవయాత్రకు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాదినేని సత్యనారాయణ పోశం శ్యామ్ మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని, గృహాన్ని నిర్మించుకునేందుకు రూ.10లక్షలు సహాయం చేస్తానని ప్రకటించింది. 6 గ్యారంటీల పథకంలో 6వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది. మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావేశాల్లో చెప్పడం జరుగుతుంది. 6వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజాప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు ఎందుకని? తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వానికి ఏమి అన్యాయం చేశారు. గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది. అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికల్లో గత ప్రబుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు. సోనియాగాంధి చొరవతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## ..రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుంది

*ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :*



తెలంగాణ ప్రభుత్వంలో ఇంటింటి సర్వేలో (కులగణన)రే షన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకొని పేరు రాకపోయినా వారు కూడా ఆందోళన చెందవద్దు రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుంది అని తాసిల్దార్ రాంప్రసాద్శనివారం ఓ పేర్కొన్నారు. రేషన్ కార్డుల సర్వే జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది తమ పేర్లు రాలేదని ఆందోళన చెందుతున్నారు కావున ఇప్పుడు పేరు రాలేదని ఆందోళన చెందవద్దని ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది మరోసారి అర్హులైన వారి నుండి దరఖాస్తు తీసుకొని రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుంది. కావున ప్రజల గమనించగలరని తాసిల్దార్, ఖమ్మం రూరల్ తెలియజేశారు.

## నకిలీ వీలునామా సృష్టించి భూమిని కాజేయాలని చూస్తున్నారు...

*కామేపల్లి,జనవరి 18 ప్రభాతవార్త:*



నకిలీ వీలునామా సృష్టించి తమ భూమిని కాజేయాలని చూస్తున్నారని, తమకు న్యాయం చేయాలని, లేకుంటే పురుగుమందే దిక్కు అని కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన దీవెల రామనర్సయ్య అతని భార్య ఆవేదన వ్యక్తం చేస్తూ తహాశీల్దార్ కార్యాలయం ఎదుట పురుగుమందు డబ్బాతో శనివవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధితుడు రామనర్సయ్య తహాశీల్దార్ ఆఫీస్ ముందు మాట్లాడుతూ... తన తండ్రి పేరు మీద 10ఎకరాల భూమి ఉందని, దానిని కాజేయడానికి తమ కుటుంబానికి చెందిన కొందరు కలిసి నకిలీ వీలునామా సృష్టించి రెవిన్యూ అధికారులను తప్పు దోవ పట్టించి తమ భూమిని కాజేయటానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.తహాశీల్దార్ జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని, లేకుంటూ పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకోవడమే శరణ్యమని అన్నారు. దీనిపై స్థానిక తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా... వీలునామా ప్రకారం వ్యవహరిస్తామని తెలిపారు.రామనర్సయ్య వినతిని కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.

## రక్తదానం చేసిన తెలుగు తమ్ముళ్లు



*ఇల్లందు, జనవరి 18, ప్రభాతవార్త:*

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం తలసేమియా పిల్లల కోసం టిడిపి కార్యాలయంలో 100 మందితో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ మాట్లాడారు. ఎన్టీ రామారావు వ్యక్తి కాదని, ఆయన ఒక శక్తి అని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా నాయకుడు అన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ దేశంలోని అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ చెప్పిన మార్గంలో పయనించాలని, రానున్న కాలంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం చేశారు. కార్యక్రమంలో నాయకులు చందావత్ రమేష్, శ్యామ్ తివారి, న, అయ్యోరి నాగరాజు, గోపాలకృష్ణ, శివ, శ్యామ్, నవీన్, రాజేష్ తదితరులు ఉన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడ్ని పరామర్శించిన జారె

*దమ్మపేట, జనవరి 18 ప్రభాతవార్త:*



అనారోగ్యంతో బాదపడుతూ ఇంటివద్ద ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అత్తులూరి శ్రీరామవెంకట్రావును అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం పరామర్శించారు. కిడ్నీ సమస్యతో బాదపడుతున్న ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



*అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:*

అశ్వారావుపేటను మున్సిపాలిటీగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. శనివారం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట, గుర్రాలచెరువు, పేరాయిగూడెం పంచాయతీలను కలుపుకొని అశ్వారావుపేట మున్సిపాలిటీగా ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ప్రజల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## శానిటేషన్ డ్రైవ్ ను ప్రారంభించిన చైర్మన్..



*ఇల్లందు, జనవరి 18, ప్రభాతవార్త:*

పట్టణంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను శనివారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ప్రతి కాలువ, ప్రతి వీధి శుభ్రంగా ఉండాలని తెలిపారు, ప్రజలు చెత్తను బయట వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంకుషావలి, డిఈ మురళి, అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ సదానందం, కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, వీణ, సుజాత, ఏఈ శంకర్ తదితరులు ఉన్నారు.

## పశువులకు చికిత్స అందించిన వైద్యులు



*ఇల్లందు, జనవరి 18, ప్రభాతవార్త:*

మండలంలోని బొజ్జయిగూడెం వద్ద శనివారం పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధిగ్రస్తు పశువులకు పలు చికిత్సలు అందించారు. దూడలకు నట్టాల నివారణ మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల పశు వైద్యులు బి రాజేష్, టేకులపల్లి వైద్యులు మంగానిల్, చంద్రుగొండ వైద్యులు వి. సంతోష్ , గోపాలమిత్ర సూపర్వైజర్ సాయి, సుదిమల్ల పశు వైద్య సహాయకులు వేణు, గోపాల మిత్రులు హనుమంతు, మైత్రి అనిత, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ కు నివాళులర్పించిన చైర్మన్

*ఇల్లందు, జనవరి 18, ప్రభాతవార్త:*



దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు సందర్భంగా ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ పూలమాలవేసి [illegible] నివాళులర్పించారు. పట్టణంలోని బుగ్గవాగు వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికి కూడు,గుడ్డ అందాలని ఎన్టీఆర్ పరితపించారన్నారు. పేదల కోసం ఆయన దేశ రాజకీయాల గతినే మార్చారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముద్రగడ వంశీ, రవీందర్, వారా రవి, కటకం పద్మావతి, చాగంటి కృష్ణమూర్తి, రమేష్, చీమల సుజాత తదితరులున్నారు.

## టీఎన్జీవో ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా లలితకుమారి

*కామేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:*

టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్‌గా కామేపల్లి లైబ్రేరియన్ ఎస్.లలితకుమారి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు .జిల్లా కేంద్రంలో జరిగిన సంఘ సమావేశంలో సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు.వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన లలిత కుమారిని సంఘ ప్రతినిధులు, సభ్యులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.సంఘంలో సుదీర్ఘకాలంగా బాధ్యతాయుతంగా సమర్ధవంతంగా పనిచేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన స్ధానాన్ని పొంది ఆదర్శంగా నిలిచిన లలితకుమారిని ఏకగ్రీవంగా ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు.అనంతరం లలితకుమారి మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ ఇటు ప్రభుత్వానికి, అటు ఉద్యోగులకు వారధిగా ఉంటామన్నారు.ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.తనపై నమ్మకంతో వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక చేసినందుకు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.కాగా లలిత కుమారి వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక కావడం పట్ల మండలంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, గ్రామస్తులు శనివారం హర్షం వ్యక్తం చేశారు.

# గుడిసెల తొలగింపులో తీవ్ర ఉద్రిక్తత



***దమ్మపేట, జనవరి 18 ప్రభాతవార్త:***
మండల కేంద్రం దమ్మపేట శివారు మల్లారం గ్రామ వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మల్లారంలో గత ప్రభుత్వం హయాంలో అసంపూర్తిగా డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళు చేపట్టి మద్యలో నిలిపివేయడంతో





అట్టి గృహాలను స్థానిక పేదలు కొందరు గుడారాలు వేసుకొని ఆక్రమించుకున్నారు. అట్టి ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు హెచ్చరించినా ఖాళీ చేయక పోవడంతో శనివారం రెవెన్యూ సిబ్బంది పోలీస్ అధికారుల సహకారంతో అట్టి గుడారాలను పీకేస్తుండటంతో పోలీస్‌లకు, ఆక్రమణ దారులకు మధ్య ఘర్షణ నెలకొంది. ఈ క్రమంలో పోలీస్‌ల ఎదుటే ఆక్రమణ దారులు శరీరంపై డీజిల్ పోసుకునే ప్రయత్నం చేయడంతో పోలీస్‌లు వారిని అడ్డుకున్నారు. పెనుగులాటలో పోలీస్‌లపై డీజిల్ పడటంతో పరస్పరం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీస్‌ల విధులను అడ్డుకున్న వారిని పోలీస్‌లు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె






***దమ్మపేట, జనవరి 18 ప్రభాతవార్త:***
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శనివారం దమ్మపేట మండలంలో పర్యటించి రూ.3.35కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. దమ్మపేట, పట్వారిగూడెం హైస్కూల్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. గండుగులపల్లి స్కూల్‌లో వంటషెడ్, కాంపౌండ్ వాల్, సిసి రోడ్డు పనులన, ఏకలవ్య పాఠశాలలో నూతర క్వార్టర్స్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అంకంపాలెం, ఎర్రగుంపు, మందలపల్లి గ్రామాలలో సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. రాచూరుపల్లి, తాటిసుబ్బన్నగూడెంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కల్వర్టులను ప్రారంభించారు. అనంతరం పలువురు లబ్దిదారులకు ప్రభుత్వం నుండి మంజూరి కాబడిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్ట్‌షాపులను ఎత్తివేయాలని వినతి

***అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:***



ఏజెన్సీలలో ఏరులై పారుతున్న మద్యం బెల్ట్ షాపులను ఎత్తివేయాలని తుడుందెబ్బ, మహిళ మండలి నాయకులు స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. శనివారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ 24గంటలు మద్యం అందుబాటులో ఉండటం, ఏజెన్సీలో నియంత్రణ లేక పోవడంతో యువత పూర్తిగా మద్యంకు బానిసై రోడ్డు ప్రమాదాలకు గురౌతూ ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జానబీ, తంబళ్ళ రవి, పోలయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్‌కు నివాళులు

***అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త***



విశ్వ వ్యాప్త చలనచిత్ర కథానాయకుడు, తదేపా వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి శనివారం అశ్వారావుపేటలో ఘనంగా జరిపారు. మండల టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన తెలుగు జాతికి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీను, కార్యదర్శి అంకోలు వెంకటేశ్వరావు, నాని, నర్రా ప్రసాద్, గుండం కిషోర్, ఉదయ్, సురేష్, నాగేంద్ర, ప్రసాద్, వెంకటేశ్వరావు, నర్రా రాకేష్, బ్రహ్మం, తుమ్మల నాగేశ్వరావు, బుచ్చిబాబు, అంజి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో పర్యటించిన ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు





***అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:***
రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డవలప్‌మెంట్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు శనివారం మండల కేంద్రం అశ్వారావుపేటలో పర్యటించారు. ఈక్రమంలో పేటలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. అదే విధంగా దొంతికుంట చెరువు పరిసరాలు పరిశీలించి త్వరలో నిధులు కేటాయించి అన్ని హంగులతో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీగా మారుతున్న తరుణంలో దొంతికుంట చెరువును అందంగా తీర్చిదిద్ది మండల ప్రజలకు కానుకగా అందిస్తామన్నారు.

# బడి బయట పిల్లల గుర్తింపుకై సర్వే

***అశ్వారావుపేట టౌన్, జనవరి 18 ప్రభాతవార్త:***



అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలో శనివారం బడిబయట పిల్లలను గుర్తించుటకై సర్వే నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలోని నందమూరి నగర్, అల్లూరి సీతారామరాజునగర్, బిసి కాలనీ ప్రాంతాలలో సిఆర్‌పి సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు సర్వే జరిపి డ్రాప్ అవుట్ విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి వివరాలు సేకరించారు. పాఠశాలల్లో వరుసగా 30రోజులకు పైగా హాజరు కాని విద్యార్థుల వివరాలను సేకరించారు. విద్యార్థుల ఆధార్, ఫోన్ నెంబర్‌లు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# పీసా చట్టప్రకారం లబ్దిదారుల ఎంపిక జరగాలి



***అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:***
ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపిక పీసా చట్ట ప్రకారం జరగాలని ఆదివాసీ సేన మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ గ్రామాల్లో పీసా చట్ట ప్రకారంగా, గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా జరగాలని రాజ్యాంగంల చట్టం ఉన్నప్పటికి అవేమి ఈ ప్రబుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. కావున పీసా చట్టాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలలో లబ్దిదారుల ఎంపిక జరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కణితి వెంకటేష్, సోందెం సుమన్, వగ్గెల వెంకటేశ్వరరావు, తాటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# పంచాయితీ వర్కర్స్‌కు చీరల పంపిణీ



***దమ్మపేట రూరల్, జనవరి 18, ప్రభాతవార్త :***
వాల్కనో క్రిప్టో ఆధ్వర్యంలో క్రిప్టో రాజేష్ శనివారం పంచాయితీ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఎక్కడైతే పంచాయితీ కార్మికులు ,పారిశుద్య కార్మికులు సుఖ శాంతులతో సంతోషాలతో ఉంటారో ఆ గ్రామం ఆర్ధికంగా అభివృద్ది దశలో ఉంటుందని ఆయన ప్రగాఢవిశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం సాధారణంగా ఉదయాన్నే నిద్ర లేవగానే మార్నింగ్ వాక్ చేసేవారు అతి కొద్దిమంది మాత్రమే ఉంటారు. వారికి కూడా ప్రోత్సాహకాలను అందించడానికి ఈ వాల్కనో క్రిప్టో సంస్థ ముందంజ వేస్తుంది. ఎవరి ఆరోగ్యం వారే కాపాడుకోవాలి, కానీ సోషల్ రెస్పాన్స్ కలిగిన ఇటువంటి సంస్థల వారు మార్నింగ్ వాక్ చేసే వారికోసం అవార్డులను అందించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఇప్పటివరకు సిఎస్ ఆర్ అంటే కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ అనేదే అందరికీ తెలిసింది.సోషల్ రెస్పాన్స్‌బిలిటీని క్రిప్టో తీసుకోవడం చేత అది సిఎస్ఆర్ అంటే అర్ధం మారడం జరిగిందన్నారు. వాల్కనో స్మార్ట్ డెఫీ అనేది వాకింగ్ చేస్తున్నందుకు రివార్డులు ఇచ్చే కార్యక్రమమని క్రిప్టో ప్రాజెక్టు గురించి ఆసక్తి గల వారు తెలుసుకొని క్రొత్త తరహా ప్రాజెక్టులో భాగస్వాములవుతారని రాజేష్ ఆకాంక్షించారు. ఫిట్‌నెస్ కోసం ప్రతి నిత్యం చేసే వాకింగ్ ద్వారా ఆరోగ్యాన్ని , అలాగే అవార్డులను మీ స్వంతం చేసుకోవాలని రాజేష్ కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు ,గట్ల సాయికుమార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి



***దమ్మపేట, ఏజెన్సీ, జనవరి 18 ప్రభాతవార్త***
:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మండల కేంద్రము లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి. వలి పాషా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామంలో సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప ,గండుగులపల్లి గ్రామంలో కాసాని నాగప్రసాద్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు కిలో రెండు రూపాయలు బియ్యం తో పాటు, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, అలాగే బీసీలను రాజకీయంగా ప్రోత్సహించారని, తెలుగు ప్రజల గుండెల్లో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సొసైటీ డైరెక్టర్ బొల్లి కొండ నాగేశ్వరరావు, వట్టి రమేష్, భోగి సత్యం, కొండపల్లి కృష్ణమూర్తి, నాయుడు వీరస్వామి, నాయుడు సుబ్బారావు, బంధం శ్రీనివాసరావు, చక్రపు ప్రసాద్, కనితి లక్ష్ముడు, ఎస్.కె మోలాలి, ఊకే. కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

కారేపల్లి,జనవరి 18 ప్రభాతవార్త

క్తారేపల్లి మండలంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ శనివారం విస్తృత పర్యటనలు చేశారు. మండల పరిధిలోని కమలాపురంలో ఏర్పాటుచేసిన నందమూరి తారక రామారావు29వ వర్ధంతి సభకు హాజరై,ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సామాజికంగా రాజకీయంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం మహిళల సమాన హక్కుల కోసం కృషి చేసిన మహానేత ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం కారేపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ముచ్చటించారు. ఇటీవల భాగ్యనగర్ తండాలో



మృతి చెందిన సింగరేణి మండలం మొట్టమొదటి మాజీ ఎంపిటిసి రాములు దశదినకర్మలకు హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఎం పిఆర్ఓ దూదిపాల్ల విజయ్ కుమార్, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, నాయకులు రామ్మూర్తి నాయక్, ఎండి యాకుబ్ అలీ, గుగలోతు శ్రీను నాయక్, మల్లెల నాగేశ్వరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, చాగంటి కోటయ్య, ముప్పారపు వెంకయ్య, వడ్డే అనంతయ్య, గుత్తా గంగయ్య, వడ్డే కోటయ్య, వడ్డే రంగారావు, రేపాల సతీష్, వడ్డే సంపత్, చాగంటి లక్ష్మీనారాయణ, మండెపూడి కోటి, మాజీ ఎంపీటీసీ పాండ్యా నాయక్, మాజి సర్పంచ్ పద్మ మంగ్యా నాయక్, రామారావు, శ్రీను పలువురు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయంలో చిరస్థాయిగా నిలిచిన యన్టీర్

కారేపల్లి జనవరి 18 ప్రభాతవార్త

తెలుగు ప్రజల జనహృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఆణిముత్యం స్వర్గీయ ఎన్టీఆర్ మరణం లేని మహా నాయకుడని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు అన్నారు మండల టిడిపి రైతు సంఘం నాయకులు దూదిపాల భాస్కర్ రావు ఆధ్వర్యంలో సింగరేణి మండలం కొత్త కమలాపురం గ్రామంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి శనివారం నిర్వహించారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి సంక స్వాతి ద్వితీయ బహుమతి చాగంటి రజిత మూడో బహుమతి సంక సింధు గెలుపొందగా విజేతలకు బహుమతులు ఇవ్వడంతోపాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేయడంతోపాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోట్ల



మాట్లాడుతూ. ఎన్టీఆర్ సినీ పరిశ్రమలో రారాజుగా వెలుగొంది అలాగే రాజకీయాల్లోనూ ఎదురులేని మనిషిగా నిలబడిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన భౌతికంగా మనకు దూరమై 29 ఏళ్ల గడిచిన ఆయన్ని ఇలా సత్కరించుకోవడం ప్రతి తెలుగువాడు గర్వించదగ్గ విషయం అన్నారు భారతదేశంలోనే ఎవరికీ దక్కని గౌరవం ఆయన సొంతమని . ఫిలింనగర్ కు ఎన్టీఆర్ పేరు పెట్టాలి ప్రభుత్వాన్ని కోరారు. 1982లో పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించారన్నారు. అలా పార్టీ పెట్టి నా లాంటి ఎంతోమందికి ఆదర్శంగా నిలబడిన వ్యక్తి నందమూరి తారక రామారావు . యావత్ భారత దేశంలో తెలుగువారు ఉన్నంతకాలం నందమూరి తారక రామారావు మరవడం అనేది చాలా కష్టమన్నారు. ఎల్లప్పుడూ ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి ఎన్టీఆర్ అని అదేవిధంగా ఆయన తీసుకొచ్చిన పథకాలే దేశం అంతటా ఈరోజుకి ఉండటం ఆ పథకాలనే ఇప్పటికీ అమలు చేయడం అనేది గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఇలాగే ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరపాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు ఈ. కార్యక్రమంలో దూదిపాల విజయ్ కుమార్ రేపాల సతీష్ చాగంటి కోటయ్య ముప్పారపు వెంకయ్య వడ్డే రంగారావు వడ్డే అనంతరామయ్య వడ్డే సంపత్ గుత్తా గంగయ్య వడ్డే కోటేశ్వరరావు చాగంటి లక్ష్మీనారాయణ మండెపూడి కోటి పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప నాయకుడు ఎన్టిఆర్

వైరా, జనవరి18,ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వైరాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా పట్టణంలో ఉన్న ఎన్టిఆర్ విగ్రహానికి వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాందాస్‌నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో రాజకీయ చైతన్యాన్ని దేశరాజకీయాలను మలుపుతిప్పిన మహోన్నత వ్యక్తి ప్రపంచ దేశాల్లో తెలుగుజాతి ఖ్యాతిని పెంచిన వ్యకినత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ఎన్‌టి. రామారావు అని కొనియాడారు. తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. భారతదేశం గర్వించదగ్గ గొప్ప నటుడు నందమూరి తారక రామారావు అని, ప్రతి మనిషికి కూడు గుడ్డ నీడ కావాలని ఎన్నో సంస్కరణలతో సుపరిపాలన అందించి ప్రజా సంక్షేమంగా నిలిచారని అన్నారు. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని దిశదిశల వ్యాపింపజేసిన గొప్ప నాయకుడు ఎన్‌టిఆర్ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం అట్టడుగు వర్గాలను పైకి తీసుకొచ్చిన మహా నాయకుడు ఎన్‌టి. రామారావు అని అన్నారు. అనంతరం అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడినడ, మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైరనమన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, పాలేటి నర్సింహారావు, పొదిల హరినాథ్, యడ్లపల్లి వీరయ్యచౌదరి, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, దార్న రాజశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



గుమ్మా రోశయ్య, చింతనిప్పు మాధవరావు, తేళ్లూరి వీరయ్య, మిట్టపల్లి నాగేశ్వరరావు, తోటకూర గోపి, తెలుగుదేశం నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, మండల ప్రెసిడెంట్ కిలారు సురేంద్ర, టౌన్ ప్రెసిడెంట్ మన్నేపల్లి ప్రదీప్, తెలుగు యువత అధ్యక్షులు నూకవరపు అయ్యప్పచౌదరి, మండల నాయకులు మందడపు మధుసూదన్‌రావు, మోతుకూరి వెంకటేశ్వరరావు, బొల్లెపల్లి శ్రీను, చింతల శ్రీనివాసరావు, కోడెదాసు, పర్స రామకృష్ణ, పమ్మి అర్జున్, చావా కాంతారావు, రమేష్, నారాయణ, కట్టా నర్సింహారావు, వెంకన్న, మురళి, సత్య తదితరులు

# వైరాలో కెనరా బ్యాంక్ బ్రాంచి ప్రారంభం

వైరా, జనవరి18,ప్రభాతవార్త:

విద్యా, వ్యాపార రంగాలు విస్తరిస్తున్న వైరా పట్టణంలో బస్టాండ్‌కు అతి సమీపంలో మధిర రోడ్డులో శనివారం కెనరా బ్యాంక్ బ్రాంచిని ప్రారంభించారు. బ్యాంక్ అసిస్టెంట్ రీజనల్ మేనేజర్ కెఎస్. మాధవి జ్యోతిప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బందితో పూజలు నిర్వహించిన అనంతరం ఖాతాదారుల సమావేశంలో మాధవి మాట్లాడారు. వైరా ప్రాంతం పూర్తిగా వ్యవసాయాధారితమై ఉన్నంతున రైతులకు ప్రత్యేక సేవలు అందిస్తామని అన్నారు. గృహ నిర్మాణాలకు వాహన కొనుగోలుకు రుణాలు ఇస్తామన్నారు. బంగారు నగలపై రుణాలు ఇస్తామన్నారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలపై తమ పరిధిలో రెండు లక్షల వరకు ఆ పరిధి దాటితే మార్ట్‌గేజి చేయాల్సి ఉంటుందని అన్నారు. బాలల సేవింగ్స్, విద్యా రుణాలు ఇవ్వనున్నట్లు మాధవి వివరించారు. ఖాతాదారుల అవసరాల మేరకు త్వరలో లాకర్ సౌకర్యం కల్పిస్తామని వివరించారు. హాజరైన భవన యజమానులు నలజాల సత్యనారాయణ ఉదయశ్రీలను, ఖాతాదారులను బ్యాంక్ సిబ్బంది శాలువాలు పూలగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ టి. చక్రదర్, డిఎం మైలారప్ప, డిఎం అలోక్, మిశ్రా సిబ్బంది పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఎంపీ రేణుకా చౌదరి ని కలిసిన సింగరేణి మండల నేతలు



కారేపల్లి జనవరి 18 ప్రభాత వార్త

సింగరేణి మండలంలో సీసీ రోడ్లు, స్థానిక అభివృద్ధి పనుల కొరకు రాజ్యసభ నిధులు కేటాయించాలని కోరుతూ ఖమ్మంలో రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరిని శనివారం మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు. ధరావత్ బద్రునాయక్ కలసి వినతి పత్రమును అందజేసినారు., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలపై ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ పోలంపల్లి నుండి భాగ్యనగర్ తండ వరకు గల బీటీ రోడ్డు నిర్మాణానికి, సోలార్ నుంచి పోలంపల్లి తండా వరకు బి టి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. కారేపల్లి రైల్వే స్టేషన్ సమస్యలను పరిష్కరించుటకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి కారేపల్లి రైల్వే స్టేషన్ మరియు రైళ్ల రాకపోకల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ప్రవేశపెడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలను అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందజేస్తుందన్నారు రాజ్యాంగం రచించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని జనవరి 26వ తారీఖున హామీలు ప్రారంభిస్తున్నామని తెలియజేశారు, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా పథకాలను అమలు చేస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్ , షేక్ అప్సర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య కార్పొరేషన్‌లకు నిధులు కేటాయించేలా కృషి చేయాలని రేణుకాచౌదరికి విజ్ఞప్తి

వైరా, జనవరి18,ప్రభాతవార్త:



కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరిని కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు, ఖమ్మంలో రేణుకాచౌదరి క్యాంపు కార్యాలయం నందు గ్రంధి ప్రవీణ్‌కుమార్, తాడికొండ రాము, వైరా మండల కాంగ్రేస్ సేవల అధ్యక్షులు గొండేలా రవికుమార్, , టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం వారు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించడంలో రేణుకాచౌదరి కీలకపాత్ర పోషించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో చేతివృత్తులు ప్రధాన పాత్ర పోషిస్తాయి..

## కుమ్మర సంఘం నాయకుల సమావేశంలో" చైర్మన్ నిరంజన్"



*సత్తుపల్లి జనవరి 18 ప్రభాతవా ర్త*

తెలంగాణ సంస్క ృతి వారసత్వ రక్షణలో కుమ్మర వృత్తిఖి చేతివృత్తులు ప్రధా నపాత్ర పోషించిన చరిత్ర ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ అన్నారు. హైదరాబాద్లో తెలంగాణ బీఖిసీ కమిషన్ కార్యాలయంలో కులాల పేర్ల మార్పు పై శనివారం అభ్యంతరాలను స్వీకరించే కార్యక్రమంలో భాగంగా కుమ్మర పేరుకు ప్రజాపతి పర్యాయపదంగా చేర్చడం మీధ అభ్యంతరాలను ఆహ్వానిస్తూ కుమ్మర సంఘం నాయకుల ప్రతినిధులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ హాజరై పై విధంగా అన్నారు. అనంతరం ఈ సమావేశానికి సంఘ నాయకులు హాజరై వారి వారి అభిప్రాయాలను కమిషన్కు వివరించడం జరిగింది. తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి రాష్ట్ర ఖి ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో కుమ్మర పేరు తరతరాలుగా ప్రచారములో ఉంది. జనాదరణ పొందింది. గోల్కొండ తానీశాల పాలన కాలము నుండి అక్కన్న మాదన్నల పరిపాలనలో గోల్కొండలో అమ్మవారికి కుమ్మర్లు తొలి బోనం సమర్పిస్తూ తెలంగాణ సంస్క ృతినీ చాటే గోల్కొండ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించిగ్రామీణ సంస్క ృతి రక్షణలో కుమ్మర్లు క్రియాశీల పాత్ర పోషించారని అనిల్ కుమార్ అన్నారు. ప్రజారోగ్య రక్షణలో పర్యావరణ పరిరక్షణ లో సహజవనరుల రక్షణలో కుమ్మర్లు కుమ్మర వృత్తికి అంకితమై మానవ నాగరికత రక్షణకు పాటుపడుతున్న కుమ్మర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కుమ్మర కులానికి ఉపకులాలు లేవని కుమ్మర పేరుకు ప్రజాపతి పేరు పర్యాయపదంగా చేర్చవద్దని చేర్చితే పలు సామాజిక సమస్యలు ఏర్పడతాయని అనిల్ కుమార్ అన్నారు. తాళ్ళ గడ్డ కుమ్మర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిఖి ధామ సత్యనారాయణఖి దామ గోవింద్ మాట్లాడుతూ కుమ్మర పేరుకు ప్రజాపతి పేరును పర్యాయపదంగా చేర్చడం వల్ల రాష్ట్రంలోని కుమ్మరులు సాంఘికంగా ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. లంగర్ హౌస్ కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి సహాయ కార్యదర్శి ఆర్ వెంకటేష్ ఆర్ రవీందర్ మాట్లాడుతూ కుమ్మర పేరు మాత్రమే గెజిట్లో ఉండాలని ప్రజాపతి వద్దు కుమ్మర ముద్దు అని పలువురు వక్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముస్తద్బూర కుమ్మర సంఘం అధ్యక్షుడుఖి సహాయకార్యదర్శిఖి సి హెచ్ ప్రేమకుమార్ ఖి ఆర్ చంద్ర మోహన్ తదితరులు కుమ్మర సంఘాల నాయకులు హాజరయ్యారు. తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులుఖి రాపోలు జయప్రకాష్ ఖిశ్రీమతి ఖిబాల "లక్ష్మి ఖిటి సురేందర్ బీఖిసీ కమిషన్ అధికార్లు సమావేశానికి హాజరైనారు. రాష్ట్ర కుమ్మర సంఘాల నాయకులు సమర్పించిన విజ్ఞప్తి పత్రాలను కమిషన్ అధికారులు స్వీకరించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ప్రివేబిన్ ఆపరేటర్" గా పదోన్నతులు కల్పించాలి



*నాయకులు సత్తుపల్లి జనవరి 18 ప్రభాత వా ర్త*

కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు కిష్టారం ఓసి మేనేజర్ బుడగం రామకృష్ణ కు ప్రి వే బిన్ లో విధులు నిర్వహించే ఉద్యోగులకు ప్రి వే బిన్ ఆపరేటర్ గా పదోన్నతి కల్పించాలని ఫిట్ సెక్రటరీ గాజే బాలాజీ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు.సింగరేణి సంస్థ యందు గత కొన్ని సంవత్సరాలుగా కిష్టారం ఓసి లో " ప్రి వే బిన్ ఆపరేటర్" గా పని చేయుచున్న వారికి కన్వేర్ ఆపరేటర్ గా డెసిగ్నేషన్ ఇవ్వడం జరిగింది. కానీ వారు పని చేయుచున్నది కంప్యూటర్ ను ఉపయోగించి ట్రక్ లోడింగ్ , వ్యాగన్ లోడింగ్ , వీరు చేయు పనికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని కోరారు. కిష్టారం ఓసి లో ప్రి వే బిన్ ఆపరేటర్ గా విధులు నిర్వహించే ఉద్యోగులకు "ప్రి వేబిన్ ఆపరేటర్" పోస్ట్ కి వీ.టి.సి, పంపించి శిక్షణ ఇప్పించి సి.ఓ.పి గా కాకుండా "ప్రివేబిన్ ఆపరేటర్"గా పరిగణించి వీరికి ఇచ్చిన సి.ఓ.పి కి బదులుగా "ప్రివే బిన్ ఆపరేటర్" డెసిగ్నేషన్ గా పదోన్నతి కల్పించాలని కోరారు. మేనేజర్ రామకృష్ణ సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేశ్వరరావు , కోటి , నజీర్ , శ్రీనాథ్ , అరుణ్ , అన్వర్ , హమీద్ , నరసింహారాజు , వామనమూర్తి , పిచ్చయ్య , ధనాల రాము , యు.వెంకన్న , దారావత్ రమేష్ , వేముల అశోక్ , మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంపివీ వైరస్ పై సింగరేణి ఉద్యోగులకు అవగాహన



*సత్తుపల్లి జనవరి 18 ప్రభాత వార్త*

కరోనా మహమ్మారి అనే వైరస్ బారిన పడి గత మూడు ఏళ్ల క్రితం ఎంతోమంది మృత్యు వాత గురైన సంఘటన తలుసుకుంటే అందర్నీ కలిసి వేస్తుంది.అదే తరహాలో చైనా దేశం నుండి హెచ్ఎం పివీ అనే వైరస్ వ్యాధి వస్తుందని పుకార్లు షికార్లు చేయటంతో ముందు జాగ్రత్తగా అందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ వైరస్ గురించి సత్తుపల్లి మండలం కిష్టారం ఓపెన్ కాస్ట్ గల లోని ఉద్యోగులకు కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత వైరస్ యొక్క స్థితిగతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శనివారం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కిష్టారం ఓసి మేనేజర్ బుడగం రామకృష్ణ ప్రాజెక్టు ఇంజనీరు వీర ప్రసాదు ఏఐటీయూసీ నాయకులు భరణి ఐఎన్టీయూసీ నాయకులు బాలాజీ వెల్ఫేర్ అధికారి విజయ సందీప్ సింగరేణి వైద్య బృందం హాజరైన వారిలో ఉన్నారు.

## తల్లాడలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*

దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ



రామారావు వర్ధంతి వేడుకలు తల్లాడలో ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి స్థూపం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి కూచిపూడి వెంకటేశ్వర్లు, దూపాటి భద్రరాజు, ఎల్లంకి వెంకటయ్య, నాసగోని సురేష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావూరి రవికుమార్, శ్రీనివాసరాజు, కొమ్మినేని సత్యనారాయణ, నారపోగు ప్రసాద్, దుగ్గినేని వెంకటి, గుండ్ల నాగయ్య

రాయల రాము,. కొమ్మినేని వెంకటేశ్వర్లు, గుంటుపల్లి వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పనులు



*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*

తల్లాడ నుండి కొత్తగూడెం రోడ్డు ఇటీవల కాలంలో గుంతలు ఏర్పడితే మరమ్మత్తులు చేశారు. అట్టి నిర్మాణ పనులను సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. ఈ పరిశీలనలో అనేక వాస్తవాలు వెల్లడయ్యాయి. తారు వేసిన తరువాత రోడ్డుకు సైడ్ గ్రావెల్ తోలాల్సి ఉండగా గ్రావెల్ తోలకుండా అస్తవ్యస్తంగా రోడ్డుకు దగ్గరలో గుంతలు పెట్టి జేసిబి సహాయంతో సైడ్ నల్లమట్టిని నింపుతున్నారు. ఇలా నింపడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ పనులన్నీ అధికారులు కనుసన్నల్లోనే జరుగుతున్నాయని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సిపిఎం నాయకులు మట్లాడినా సరైన సమాధానం రాలేదని వెంటనే ఉన్నతాధికారులు రోడ్డు పరిశీలన చేసి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుని అట్టి రోడ్డును పునర్నిర్మాంచాలని మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటి సభ్యులు నల్లమోతు మోహన్రావు, ముచ్చింతల చెన్నయ్య, పాకాలపాటి శ్రీనివాసరావు, సత్తెనపల్లి వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియను పరిశీలించిన ఏఓ

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*



తల్లాడ మండలంలో జరుగుతున్న రైతు భరోసా సర్వేను శనివారం ఏఓ ఎండి. తాజుద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసాకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*వేంసూర్,జనవరి 18,ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ అనుబంధ తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కరరావు ఆధ్వర్యంలో వేంసూరు మండలంలో శనివారం గ్రామ గ్రామాన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి దేశం నాయకులు పూలమాలవేసి ఎన్టీఆర్ జిందాబాద్ ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వృద్ధుల శరణాలయంలో దేశం నాయకులు పళ్ళు,స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు మండల కేంద్రమైన వేంసూర్ తో సహా మండలంలోని పలు గ్రామాల్లో ఆ మహా నాయకుడి వర్ధంతి వేడుకలు దేశం నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బొంతు.భాస్కరరావు,ఎస్కే. బోలె,బిట్రు.మధు,రామారావు,సాంబారు.సత్యనారాయణ,బీమిరెడ్డి మురళి రెడ్డి,మందపాటి కేశవరెడ్డి,చెన్నకేశవులు, ఆంజనేయులు, మేరంపూడి. సుబ్బారావు, రవి, కారుమంచి శ్రీనివాసరావు, జొన్నలగడ్డ. వెంకటేశ్వరరావు,గాది.రమేష్,మునగాల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్‌గా రమేష్ ప్రమాణ స్వీకారం

**నేలకొండపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నూతన పాలకమండలి కమిటి నూతన చైర్మన్‌గా స్థానిక వ్యాపార ప్రముఖుడు, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు కనమర్లపూడి రమేష్ శనివారం ఇక్కడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నందు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కమిటి పాలకమండలి సభ్యులుగా కైలాసపు కోటేశ్వరి, చెరుకు సీతారాములు, మోర మల్లయ్య, అనంతు సత్యనారాయణ, పగిడికత్తుల సత్యం, కొండబాల రాంబాబు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ నూతన పాలకమండలి కమిటి చైర్మన్, ఇతర సభ్యుల చేత దేవాదాయశాఖ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం జరిపించారు. ఈ నూతన పాలకమండలి చైర్మన్ కనమర్లపూడి రమేష్, ఇతర పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హజరై నూతన పాలక మండలి కమిటిని అభినందించి, సన్మానించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, కందిమళ్ళ హరిబాబు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సామాల కోటేశ్వరరావు, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, ఆర్.బాబురెడ్డి, కడియాల నరేష్, దోసపాటి కల్పన, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, వాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వ్యాపార ప్రముఖులు యర్ర నాగేశ్వరరావు, కొత్త రమేష్, గెల్లా వెంకటేశ్వరరావు, అయ్యప్ప శ్రీను, కనమర్లపూడి బదిరినారాయణ, గెల్లా జనార్ధన్‌రావు, అప్పన ధనుంజయరావు, దేవాదాయశాఖ ఈవో కాముని శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ చిలకమర్రి లక్ష్మీకళ్యాణి, అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## కార్మికుల సంక్షేమమే కాంగ్రేస్ పార్టీ ధ్యేయం



**నేలకొండపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:**

కార్మికుల సంక్షేమమే కాంగ్రేస్ పార్టీ ధ్యేయమని, కార్మికులకు ఎల్లప్పుడు కాంగ్రేస్ అనుభంద ఐఎన్‌టియుసి అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు కాంగ్రేస్ అనుభంద ఐఎన్‌టియుసి సంఘం జండా దిమ్మెను ఆయన ప్రారంభించి జండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, కందిమళ్ళ హరిబాబు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సామాల కోటేశ్వరరావు, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, ఆర్.బాబురెడ్డి, కడియాల నరేష్, దోసపాటి కల్పన, దోసపాటి చంద్రశేఖర్, రేగూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఆర్ వర్ధంతి వేడుకలు

**నేలకొండపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం నేలకొండపల్లి నందు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత స్వర్గీయ ఎన్‌టి రామారావు చిత్రపటంకు టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆతర్వాత టిడిపి జండాను నేలకొండపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు ఎగురవేసారు. అనంతరం పులిహోర పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిడిపి నాయకులు నల్లమాసు మల్లయ్య, సూరపనేని రామకృష్ణ, గోగినేని వెంకట సీతారామారావు, పావులూరి వెంకటేశ్వరరావు, తలశిల గోపాలరావు, వీసం శ్రీనివాసరావు, గోవిందు, తాడేపల్లి వెంకటేశ్వరరావు, బండారు రాంబాబు, నూక హనుమంతరావు, తీగ వెంకటేశ్వర్లు, తాటికొండ నాగేశ్వరరావు, వంకాయలపాటి పద్మ పాల్గొన్నారు.

## అవయవదానంతో చిరంజీవిగా నిలిచిన బుర్ర మహేష్

**కూసుమంచి, జనవరి 18 (ప్రభాతవార్త) :**



తన అవయవదానంతో ఇంకొందరికి ప్రాణదానం చేసి ప్రజలహృదయాల్లో చెరగని స్థానం సంపాదించి చిరంజీవిగా నిలిచిన బుర్ర మహేష్ గొప్పవ్యక్తిఅని యువజన కాంగ్రెస్ నాయకుడు చెన్ను వెంకటరమణ అన్నారు. శనివారం కూసుమంచి మండలం చేగొమ్మ



గ్రామానికి చెందిన మహేష్ ఇటీవల రహదారి ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలోకి వెల్లాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చేర్పించగా పరీక్షించిన వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. అవయవదాన్ ద్వారా కొందరు అవయవదానంకోసం ఎదురు చూస్తుండగా వైద్యుల సలహామేరకు మహేష్ అవయవాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. అవయవదానం అనంతరం హైదరాబాద్‌నుంచి చేగొమ్మ క్రాస్‌రోడ్‌కు మహేష్ భౌతికకాయం రాగానే స్థానికులు బ్రహ్మరథంపట్టి ర్యాలీగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లీడు వెంకన్న, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, నాయకులు బొల్లికొండ శ్రీను, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





**పెనుబల్లి, జనవరి 18, ప్రభాతవార్త**

స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తెలుగు ప్రజల మనసు దోచుకుని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను పార్టీలకతీతంగా మండల పరిధిలోని లంకాసాగర్, పాత కారాయిగూడెం, గంగదేవిపాడు, టేకులపల్లి, లింగగూడెం, కొత్త కారాయిగూడెం, గణేష్‌పాడు, కోండ్రుపాడు తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయన అభిమానులు ఘనంగా నివాళులర్పించారు.



అనంతరం ఆ గ్రామాల్లో అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. పాత కారాయిగూడెంలో ఇద్దరు వికలాంగులకు వీల్‌చైర్లను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనగాల సాంబశివరావు, కారాయిగూడెం సహకార సంఘ అధ్యక్షులు చింతనిప్పు సత్యనారాయణ, చింతనిప్పు శ్రీనివాసరావు, మోరంపూడి బాబూరావు, కోమటి కృష్ణారావు, నరుకుళ్ళ వెంకటేశ్వరరావు, తాళ్ళూరి శేఖర్‌రావు, మందడపు అశోక్‌కుమార్, దూదిపాళ్ళ ప్రసాద్, బత్తుల కృష్ణ, బాణోతు బాబ్లు, మూడు ఆంజనేయులు, కనగోని లక్ష్మయ్య, గంటల శేష కృష్ణమాచారి, బత్తుల శ్రీను, కొల్లి శ్రీనివాసరావు, భూక్యా అర్జున, అజ్మీర శ్రీనివాసరావు, మాళావత్ రాములు, బాదావత్ రాములు, మూడు మోహన్‌రావు, మూడు భీమ్లా, మోదుగు రాములు, నర్సింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రైతు భరోసా సర్వే

**పెనుబల్లి, జనవరి 18, ప్రభాతవార్త**

పెనుబల్లి మండలంలో శనివారం రైతు భరోసా సర్వే నిర్వహించారు.



చింతగూడెం రెవెన్యూ గ్రామంలో వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి వ్యవసాయేతర భూములను గుర్తించి నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గంటా ప్రతాప్, వ్యవసాయ అధికారి ప్రసాద్ రాజు, వ్యవసాయ విస్తరణ అధికారిణి హర్ష నందిని, ఆర్ఐ భాస్కర్, ఇంటెలిజెన్స్ అధికారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోండి



**నేలకొండపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:**

గోపాలమిత్ర సేవలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని రాజేశ్వరపురం పశువైద్యాధికారి డాక్టర్ భువనేష్‌కుమార్ వెల్లడించారు. శనివారం మూటాపురంతండా నందు పశువైద్యశాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గోపాలమిత్ర ఉచిత పశువైద్య శిభిరంను విజయవంతంగా నిర్వహించారు. ఈ శిభిరంలో 34 పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు చేసారు. ఉచితంగా మందులు పంపిణీ చేసారు. అలాగే, పశువులకు సాధారణ వైద్య పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ శంకరయ్య, వెటర్నరీ అసిస్టెంట్ మురళి, గోపాలమిత్రలు తాజ్‌పాషా, నరేష్, పాండురంగయ్య, నాగరాజు, పశుపోషకులు, రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల
### కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు

**కామేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని మద్దులపల్లి, లాల్యతండ, కెప్టెన్ బంజర గ్రామాలలోని వ్యవసాయ మోటార్లకు, ఇండ్లకు ఆదివారం కరెంట్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని కొత్త లింగాల ఎఈ ఎన్.శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు చెట్ల కొమ్మలు నరికే పనులు నిర్వహిస్తున్నందున కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని

# రైతు భరోసా పై విమర్శలను ప్రజలు హర్షించరు...!

**మోదీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ విఫలమైంది**

**రాహుల్ పై ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం**

**స్వర్గీయ ఎన్టీఆర్కు నివాళులర్పించేందుకు ఖమ్మం వచ్చా**

**మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి**



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పై టిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆ విమర్శలను రైతులు ప్రజలు ఎంత మాత్రం హర్షించరని రాజ్యసభ సభ్యురాలు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 18వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించేందుకు వచ్చానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈనెల 26 నుంచి రైతు భరోసాతో సహా నాలుగు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతుందని ప్రజలకు ఆయా పథకాలు పూర్తిస్థాయిలో మేలు చేస్తాయని ఆమె పేర్కొన్నారు. రైతు భరోసాను విమర్శిస్తున్న టిఆర్ఎస్ నాయకులపై ప్రజలకు భరోసా లేదని ఆమె ఎద్దేవా చేశారు. .శనివారం దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా,ఆయనకు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయడాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు.మోదీ సర్కారు వన్ నేషన్,వన్ ఎలక్షన్ అమలు వైఫల్యం చెందిందన్నారు. ఇందుకు వెస్ట్ బెంగాల్ ఎన్నికలు నిదర్శనమని తెలిపారు.ఒక రాష్ట్రంలోనే సజావుగా ఎలక్షన్ ప్రక్రియ నిర్వహించలేని వారు,దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారని ఆమె విమర్శించారు. రాహుల్ గాంధీపై చేస్తున్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. మాజీ దేశ ప్రధాని మనోహ్మన్ సింగ్ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి ఆదర్శం అన్నారు.రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి ని ఓర్వలేక బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఆరోపణలు చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానా శ్రయం ఏర్పడితే, రైతాంగానికి మంచి జరగనుందన్నారు. రైతాంగం నాన్ ఫెస్టి సైడ్, ఆర్గానిక్ ఫామ్ పంటలను పండించడం వల్ల కార్గో సర్వీస్ ద్వారా ఉత్పత్తులను ఎగుమతి చేసుకోవచ్చని సూచించారు.సొల్లు కబుర్లు మాట్లాడితే బిఆర్ఎస్ పార్టీ శాశ్వతంగా అడుగంటనుందని హెచ్చరించారు. పార్లమెంట్ లో దేశ రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని మేము ప్రమాణం చేస్తాం.కానీ బిజెపి వాళ్ళు రాజ్యాంగంపై ప్రమాణం చేయకుండా మతంపై ప్రమాణం చేసి పార్లమెంట్ లో కూర్చుంటున్నారని ఆమె ఆరోపించారు. తొలుత ఎన్టీఆర్ సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహం కు ఆమె పూలమాల వేసి నివాళులర్పించి మహన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. విలేకరుల సమావేశంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి నిమిషం పాటు సంతాపం తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, టీపీసీసీ స్పోక్స్ పర్సన్ కొరివల్లి వెంకటరత్నం, మానుకొండ రాధ కిషోర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## నేటితో సంక్షేమ పథకాల సర్వే పూర్తి చెయ్యాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అందించిన నాలుగు సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను ఆదివారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లాలోని డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జెడ్పి సీఈవో, ఆర్డీవోలు, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులుతో, జిల్లా అధికారులు కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే పురోగతిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సంక్షేమ పథకాల లబ్ధిదారుల సర్వే ప్రక్రియను రేపు సాయంత్రం లోగా పూర్తిచేసుకుని గ్రామ సభల నిర్వహణకు సిద్ధమవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారులు కింద మహిళలను నమోదు చేయాలని, కుటుంబంలో మహిళల యొక్క బ్యాంక్ అకౌంట్ ను నమోదు చేయాలని సూచించారు. రేషన్ కార్డ్ లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదుకు వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు అన్నిటిని పరిశీలించి వాటిని కూడా గ్రామసభల్లో పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా జాబితాలో లేనటువంటి అర్హులను గుర్తించి వారి యొక్క దరఖాస్తులను కూడా స్వీకరించి నిర్దేశిత ఫారంలో పొందుపరచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక ను తప్పకుండా పూర్తి చేయాలని, పేదలలో నిరుపేదలకు మాత్రమే లబ్ధి చేకూరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంపిక చేపట్టాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు.

## జయహో జయహో హిందూ ముస్లిం ఏకో కరపత్రం ఆవిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జయహో జయహో హిందూ ముస్లిం ఏకో అనే కరపత్రాన్ని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతులమీదుగా ఆవిష్కరించారు. బీసీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమిచెట్టి వీరన్న, భద్రాచలం విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అనుగోజు నరసింహ చారి, బండారు నాగేశ్వరరావు, ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ షాబాజ్ హలీ, వెంకట రెడ్డి, పాల్గొన్నారు.

## మారుతీ నర్సింగ్ కళాశాలలోని విద్యార్థులకు ఉద్యోగాల వెల్లువ

**-69 మంది విద్యార్థినిలకు ఉద్యోగ అవకాశాలు**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలలో జీఎన్ఎం నర్సింగ్ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థినిలకు ఉద్యోగ అవకాశాలు వెల్లువెత్తాయి. 69 మంది విద్యార్థినిలకు క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఉద్యోగ అవకాశాలను పొందారు. ఒమెగా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ - హైదరాబాద్లో 32 మందికి, కిమ్స్ హాస్పిటల్ సికింద్రాబాద్ నందు 17 మంది, భాస్కర మెడికల్ కాలేజ్ హాస్పిటల్ హైదరాబాద్లో 20 మందిని ఎంపికై శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.ఎస్.ఎల్. కాంతారావు, చైర్మన్ డా.బి.సుబ్బరాజు మాట్లాడుతూ .. ఎంపికైన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. నర్సింగ్ వృత్తి పవిత్రమైందని, విధి నిర్వహణ బాధ్యతతో చేపట్టాలని, స్పెషాలిటీ విభాగాల్లో నైపుణ్యత పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మేము మారుమూల గ్రామాలలో చదివి అతి పేద కుటుంబాల నుండి వచ్చామని, నేడు కార్పోరేట్ హాస్పిటల్స్లో ఉద్యోగ అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యంకు, ఒమెగా హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్, భాస్కర మెడికల్ కళాశాల హాస్పిటల్ వారి మేనేజ్మెంట్లకు ధన్యవాదాలు తెలిపారు.

## టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి

పాల్వంచ టౌన్, జనవరి 18 - ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగువారి ఆరాధ్య దైవం తెలుగుజాతికి కీర్తి ప్రతిష్టలు ఇనుముడింపజేసిన మహనీయుడు నందమూరి తారక రామారావు వర్ధంతిని టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాడ వాడలా వర్ధంతిని ఘనంగా జరిగింది. పాల్వంచ పట్టణములో కళ్యాణం లక్ష్మీపతి ఆధ్వర్యములో పోస్ట్ ఆఫీస్ సెంటర్, దమ్మా పేట సెంటర్, నవభారత్, ఇందిర కాలనీ కూడలిలో వున్న ఎన్టీఆఆర్ విగ్రహాల కు పాలాభిషేకం, పూల దండలు తో నివాళులు అర్పించటము జరిగింది. ముఖ్య అదితిగా కాపా కృష్ణా మోహన్, రాష్ట్ర రైతు నాయకులు పాల్గొన్నారు. వడ్లమూడి పూర్ణ, యెలవర్తి అప్పారావు, కత్తి శీను, లోకీయ నాయక్, కాపా రమేష్, సాంబశివరావు, చంద్ర రవి, బాబూరావు, కృష్ణరావు, తదితరులున్నారు.

## రామయ్యకు వైభవంగా రాపత్తు సేవ...!

భద్రాచలం కల్చరల్ :



భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో నిర్వహిస్తున్న శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహోత్సవాల్లో పగలపత్తు ఉత్సవాలు పూర్తికాగా, ప్రస్తుతం స్వామివారికి రాపత్తు సేవలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం స్వామివారికి వనవిహార మండపంలో రాపత్తు సేవ జరిపారు. తొలుత శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని పల్లకిపై ఊరేగింపుగా వనవిహారం మండపంకు తీసుకొచ్చారు. స్వామివారిని అక్కడ వేంచేంపజేసి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వేదాలను పఠించారు. భక్తుల జయ జయ ద్వానాల నడుమ స్వామివారికి రావత్తు సేవ వైభవంగా జరిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త హరిచంద్రనాయక్ దంపతులు ఆధ్వర్యంలో రామయ్యకు రాపత్తు సేవ జరిగింది. ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు,సిబ్బంది, భద్రాచల పట్టణ ప్రముఖులు, పురుషోత్తపట్నం గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగంగా రామయ్య నిత్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శనివారం నిత్య కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4:30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి రామయ్యకు సుప్రభాత సేవ ఆరాధన, సేవా కాలం,నిత్య బలిహరణ మరియునిత్య హోమాలు నిర్వహించారు అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన నిత్య కళ్యాణ మండపంఅయిన బేడా మండపంలో వుంచి ముందుగా విశ్వక్సేన ఆరాధన పుణ్య వచనం చేశారు. అనంతరం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛరణలు నడుమ రామయ్యకు నిత్య కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. తదుపరి సువర్ణ తులసి దళాలతో సహస్ర నామర్చన నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు నిత్య కళ్యాణం లో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధ లతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



సబ్ఎడిటర్లు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు అనుభవం కలిగిన సబ్ఎడిటర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**బేతుపల్లి, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దేవుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం జెండాను ఆ పార్టీ జిల్లా నాయకులు గుడిపూడి మోహన్ రావు ఎగురవేసి మాట్లాడారు. తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత అని, రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ అని, ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అనంతరం తారక రామారావు వర్ధంతి సందర్భంగా అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గజ్జల రామ్ శేఖర్, గోరంట్ల రవి, మోత్కూరి సతీష్, మూడు కృష్ణ, రాయల రాజేష్, కనగాల సతీష్, అనిల్, బద్రు, చందర్, అభిమానులు రావూరి సతీష్, సామినేని సాయి, సాదిక్, సంపత్, పార్ధు, హరీష్, సొసైటీ డైరెక్టర్ గుడిపూడి కృష్ణార్జునరావ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

**ఎర్రుపాలెం, జనవరి 18, ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నర్సింహాపురం, బుచ్చిరెడ్డిపాలెం, బనిగండ్లపాడు, తక్కెళ్లపాడు, సఖినవీడు గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టనున్న రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నారని పేర్కొన్నారు. అలాగే బనిగండ్లపాడు గ్రామంలో రూ.48లక్షలతో నిర్మించిన సొసైటీ గోడౌన్‌ను ప్రారంభిస్తారన్నారు. అనంతరం సఖినవీడు, ఎర్రుపాలెం గ్రామాల్లో వివిధ పార్టీల ముఖ్యనాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని వివరించారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రేషన్‌కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది

**ఎర్రుపాలెం, జనవరి 18, ప్రభాతవార్త:** రేషన్‌కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తహసీల్దార్ ఉషాశారదా తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేలో(కులగణన, ప్రజాపాలన కార్యక్రమం)లో రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకొని పేరు రాకపోయిన వారు కూడా ఆందోళన చెందవద్దని సూచించారు. రేషన్‌కార్డుల సర్వే జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది తమ పేర్లు రాలేదని ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ సర్వేలో పేర్లు రాలేదని ఆందోళనకు గురికావొద్దని ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మరోసారి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు తీసుకొని రేషన్‌కార్డులు మంజూరు చేయటం జరుగుతుందన్నారు.



# స్వామివారికి సర్వాంగాభిషేకాలు

**ఎర్రుపాలెం, జనవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి పల్లకి సేవగా మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం మానికొండ గ్రామానికి చెందిన శ్రీసూర్‌రెడ్డి పవన్, పూజ దంపతులు శ్రీవారి అన్నదానానికి రూ.2,00,101 విరాళంగా సమర్పించారు. వారికి దేవస్థానం తరపున శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ ఈ.కృష్ణప్రసాద్, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.





# ప్రజల మనసుల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

## కారేపల్లి లో ఘనంగా వర్ధంతి వేడుకలు

**కారేపల్లి, జనవరి18 ప్రభాతవార్త:** తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ ఎప్పటికీ చిరస్మరణీయుడుగా నిలిచిపోతారని ఖమ్మం జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం సింగరేణి గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని పండుపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఐటీవల మృతి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కంచి రమేష్ నాయుడుకు నివాళులర్పించారు ఈ సందర్భంగా మండేపూడి మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవమే నినాదంగా పార్టీని స్థాపించి పాలనాపరమైన నిర్ణయాలలో కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తిగా ఎన్టీఆర్ రాజకీయాలలో తనదైన ముద్రవేశారన్నారు. నేటికీ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలే గ్రామస్థాయిలో అమలవుతున్నాయంటే వాటి ప్రభావం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. రంగం ఏదైనా తన ప్రత్యేకతను చాటి చెబుతూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న రాజకీయ నాయకులలో ఎప్పటికీ మొదటి స్థానం ఎన్టీఆర్ దే అని అన్నారు. నేడు ఎన్టీఆర్ మరణించి 28 సంవత్సరాలు పూర్తవుతున్నా నాటి నుండి నేటి వరకు వర్ధంతి కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయంటే ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ, ఆయనపై ఉన్న అభిమానంతోనే సాధ్యమైందన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు నిస్వార్థంగా సేవే పరమావధిగా పనిచేయడంలో ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వచ్చిన వివిధ పార్టీలకు చెందిన నాయకులకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో తెలుగుదేశానికి పూర్వ వైభవం వస్తుందని, ఈ విషయంలో ఏమాత్రం సందేహం లేదని ఆదిశగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. కాగా వర్ధంతి సంస్మరణ సభలో కాంగ్రెస్ సిపిఎం నాయకులు పాల్గొని ఎన్టీఆర్ కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామ శాఖ అధ్యక్షుడు దుగ్గినపూడి కొండలరావు, కార్యదర్శి, మండల వాణిజ్య విభాగ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు, జిల్లాయూత్ నాయకులు గంగరబోయిన శ్రీనివాసరావు మారబోయిన రాము దొంకెన వచ్చింది వచ్చింది రవీందర్ ఎలగందుల మధు అచ్చయ్య పోతు రాములు నాగేశ్వరరావు కంచి గురు సాయి దుర్గ వరప్రసాద్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన నేత ఎన్టీఆర్

**కారేపల్లి జనవరి 18 ప్రభాతవార్త:** తెలుగు ప్రజల జనహృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నేత ఎన్టీఆర్ అని పలువురు నాయకులు కొనియాడారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో శనివారం ఎన్టీఆర్ 29 వ వర్ధంతి నిర్వహించారు పార్టీ జెండాను మంకిని నారాయణ ఎగరవేశారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ .ఎన్టీఆర్ సినీ పరిశ్రమలో రారాజుగా వెలుగొంది అలాగే రాజకీయాల్లోనూ ఎదురులేని మనిషిగా నిలబడిన వ్యక్తి అని కొనియాడారు ఉమ్మడి రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మదిలో నిలిచిపోయాడని అన్నారు.1982లో పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించారన్నారు. అలా పార్టీ పెట్టి నా లాంటి ఎంతోమందికి ఆదర్శంగా నిలబడిన వ్యక్తి నందమూరి తారక రామారావు . యావత్ భారత దేశంలో తెలుగువారు ఉన్నంతకాలం నందమూరి తారక రామారావు మరవడం అనేది చాలా కష్టమన్నారు. ఎల్లప్పుడూ ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి ఎన్టీఆర్ అని అదేవిధంగా ఆయన తీసుకొచ్చిన పథకాలే దేశం అంతటా ఈరోజుకి ఉండటం ఆ పథకాలనే ఇప్పటికీ అమలు చేయడం అనేది గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఇలాగే ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరపాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు ఈ. కార్యక్రమంలో మాచి సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ ఎస్.కె బందెల్లి గుర్రం నరసయ్య కాసాని లక్ష్మీనారాయణ కిలారి వెంకటేశ్వర్లు కోయ శేషయ్య కొల్లి వీరయ్య తన్నీరు వెంకన్న తన్నీరు మధుసూదన్ తాళ్లూరి రాంబాబు ఎస్ నాగేశ్వరరావు కాపా ప్రసాద్ బట్టు సంగయ్య బట్టు నరసయ్య కా సాని వెంకటరమణ రామకృష్ణ కోయిల శ్రీనివాస్ తుమ్మోజు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

**కామేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి దేశం పార్టీ నేతలు అజ్మీర హరినాయక్,కొమ్మినేని సత్యనారాయణ,వెగ్గళం సత్యనారాయణ,అజ్మీర శ్రీను,అజ్మీర శంకర్,జల్లి రాములు,మొండ్రు పుల్లయ్య పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఎన్‌టిఆర్ హయాంలో జరిగిన చారిత్రాత్మక అభివృద్ధి,సంక్షేమంను చాటిచెప్పారు.నందమూరి సేవలు ఎన్నటికి మరువలేనివని అన్నారు.అదే విధంగా మండల పరిధిలోని ఊట్కూరు, కొత్తలింగాల, తాళ్ళగూడెం, సాతానిగూడెం గ్రామాల్లో నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించారు.కొత్త లింగాల,తాళ్ళగూడెం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో అన్నదానాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగాజిల్లా నాయకులు పుచ్చకాయల సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు వారి గౌరవాన్ని నిలిపి అన్ని హక్కులను కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు.నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలను అమలు చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, ప్రతి కుటుంబానికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో పథకాలను అమలు చేసి ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ సేవలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ములకలపల్లి నాగేశ్వరరావు, మల్లారపు పాశం వేదాద్రి, వేల్పాద్రి, పుచ్చకాయల రామకృష్ణ,తెల్లబోయిన అరుణ, పుచ్చకాయల నాగేశ్వరి, బొంగాని సంధ్య, శోభారాణి,పెరుగు భవాని, చెరుకుపల్లి నర్సింహారావు, తుమ్మలపల్లి పెద్దవీరయ్య, తోటకూరి ఉపేందర్‌రావు,చైతన్య, శ్రీరాములు, చల్లా రవి, తెల్లబోయిన సురేష్, గోకర ఉపేందర్, పెరుగు రాము, బొల్లు రాఘవయ్య, కొమ్ము రామారావు, ఉపేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముచ్చర్ల గ్రామ సభలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకు లబ్దిదారుల ఎంపిక



***కామేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:***

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రామ సభలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకు అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేశారు. తహాశీల్దార్ సీహెచ్ సుధాకర్, పంచాయితీ స్పెషలాఫీసర్ డి.రమేష్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల రెవిన్యూ ఇన్సిపెక్టర్ విజయ, పంచాయితీ కార్యదర్శి పి.అనురాధ గ్రామస్తుల సమక్షంలో గ్రామ సభ నిర్వహించారు. ప్రభుత్వం గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకు 69మంది ధరఖాస్తు చేసుకున్నారు. వారిలో 20మందిని అర్హులుగా రెవిన్యూ అధికారులు గుర్తించారు. వారి పేర్లను గ్రామ సభలో చదివి వినిపించారు. అభ్యంతరాలను కూడా స్వీకరించారు. జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే తమకు తెలియజేయాలని కోరడంతో సభకు హాజరైన గ్రామ ప్రజలు కొన్ని పేర్లు మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. దానికి గ్రామ సభ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జె.లూసీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులుషేక్ ఫత్తే అహ్మద్, అంబడిపూడి సత్యం, కోల వెంకటేశ్వర్లు, కనకపూడి వీరస్వామి, అనంతరాములు, మంజుల, వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, లబ్దిదారులు, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*బూర్గంపహాడ్, జనవరి 18,ప్రభాతవార్త:*



స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ , ఐటిసి టిఎన్టియుసి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సారపాక ప్రధాన కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలతో పాటు బూర్గంపహాడ్ మండలంలో ఉన్న రెడ్డిపాలెం ,బూర్గం పహాడ్, లక్ష్మీపురం ,టేకులచెరువు, ఇరవెండి గ్రామాలలో ఉన్న విగ్రహాలకు పూలమాలలో వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సారపాక ప్రధాన కూడలి లోని టిఎన్టియుసి అధ్యక్షులు హరిప్రసాద్ ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం మహిళలకు ఆస్తి హక్కు పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు మండలి వ్యవస్థను రూపొందించారని అన్నారు. పక్కా గృహ నిర్మాణ పథకం రైతు రైతులకు సంక్షేమ పథకాలతో పాటు దేశంలోనే తొలిసారి పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ ది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్ రావు , తెలంగాణ రాష్ట్ర టి ఎన్ టి యు సి ప్రచార కార్యదర్శి గల్లా నాగ భూషయ్య టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు చావా మహేశ్వర రావు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కాకర్ల సత్యనారాయణ మహబూబాద్ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కంచేటి వెంకటేశ్వర్లు, బూర్గంపహాడ్ మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆకుల పద్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు టి ఎన్ టి ఈసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన విరాళం

*భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త*



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో అనపర్తి వాస్తవ్యులు శ్రీ పులగం రామకృష్ణారెడ్డి గారు అన్నదాన నిమిత్తం లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు వీరిది ఈస్ట్ గోదావరి అనపర్తి మండలం. ముందుగా ఆలయ అర్చకులు స్వామివారి సన్నిధిలో వీరికి వేదాశీర్వచనం పఠించి శేష వస్త్రాలతో సత్కరించారు కళ్యాణ లడ్డుని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కి ఘన నివాళి అర్పించిన చింతనిప్పు కృష్ణ చైతన్య

*ఖమ్మం విద్యా విభాగం జనవరి 18, ప్రభాత వార్త:*

తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం బైపాస్ రోడ్ ఎన్టీఆర్ సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి స్మార్ట్ కిడ్స్ పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ .. యుగపురుషుడు ఎన్టీఆర్ కి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారత రత్న ఇవ్వాలని కోరారు.






## ఒకసారి అవకాశం ఇవ్వండి

*సారపాక, జనవరి 18, ప్రభాతవార్త:*

ఐటీసీ పీఎస్పీడీలో కార్మికులకు అభివృద్ధి జరగాలంటే మూడో ప్రత్యామ్నాయంగా బీఆర్టీయూ రావాలని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్రెడ్డి అన్నారు. శనివారం ఐటిసి ఈస్ట్ గేట్ ఎదురుగా ఉన్న కార్యాలయంలో బి ఆర్ టి యు మిత్రపక్షాలు సీఐటీయూ, ఐఈయూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యూనియన్ల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈనెల 31న జరగనున్న ఐటీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల్లో బలమైన శక్తిగా బీఆర్ టీయూ విజయం సాధిస్తుందన్నారు. గతంలో పనిచేసిన టీఎన్టీయూసీ, ఐఎన్టీయూసీ కార్మిక సంఘాల వల్ల కార్మికులకు ఒరిగింది ఏమిలేదని, కార్మికులు కోరుకున్న వేతన ఒప్పందాన్ని కల్పించకుండా వారి హయాంలో కార్మికులను యాజమాన్యానికి తాకట్టు పెట్టాయన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కనీయలేదంటే వారు కార్మికుల కోసం ఏంచేశారో చెప్పాలన్నారు. ఆనాడు నాలుగు మిషన్లు ఉండగా 1675 మ్యాన్ పవర్ ఉండగా ఏడు మిషన్లు ఉన్నప్పుడు 1197కు మ్యాన్పవర్ పడిపోయిందని ఇలా అయితే స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఎలా లభిస్తాయని ప్రశ్నించారు. ఓ కార్మికుడు వైద్యం చేయించుకోవాలంటే మెడికల్ స్కీం సరిపోవడంలేదని, కార్మికుల నుంచి చందాలు వేసుకుని వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితి ఇప్పుడు ఏర్పడిందన్నారు. తాజాగా జరగనున్న ఎన్నికల్లో రెండు సంఘాలు ఎన్నికల్లో గెలిచేందుకు దుశ్చర్యలకు పాల్పడుతుందని... కార్మికులు కోరుకున్న 14వ వేతన ఒప్పందంలో మంచి జరగాలంటే మూడో ప్రత్యామ్నాయంగా బిఆర్టీయూ మిత్రపక్షాలు రావాల్సిందేనన్నారు. ఇప్పుడు పి ఆర్ టి యు మిత్రపక్షాలు గెలుస్తాయని ఆ రెండు సంఘాలు లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తుందని ఎవరెన్ని కుయుక్తులు పన్నినా 31న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో బి ఆర్ టి యు మిత్రపక్షాల దే విజయమన్నారు. కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి బి ఆర్ టి యు ను గెలిపించాల్సిన అవసరం ఉందని, విజయం సాధిస్తే మేనిఫెస్టోలో పెట్టిన ఐదు ప్రధాన అంశాలను అమలుచేస్తామని కుటుంబానికి 100శాతం అన్నిరకాల వ్యాధులకు అన్లిమిటెడ్ మెడికల్, నాణ్యమైన విద్యను అందిస్తామని, సీనియారిటీ ప్రాతిపదికన ఎలాంటి షరతులు, ఖర్చు లేకుండా నిష్పక్షపాతంగా బదిలీలందరినీ పర్మినెంట్ చేయిస్తామని, టైం బ్రాండ్ ప్రమోషన్ పాలసీ తీసుకువస్తామని, ఈ3 గ్రేడ్ కలిగిన ప్రతి కార్మికునికి క్వార్టర్లు ఇప్పించి తీరుతామన్నారు. స్థానికంగా ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేసేలా యాజమాన్యాన్ని ఒప్పిస్తామన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి తమను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి షేక్ అజీమ్, మిత్రపక్షాల నాయకులు వెంకటేశ్వర్లు, షాబీర్, బ్రిటా సాయిబాబు, కేసుపాక నర్సింహారావు, మధు, ప్రశాంత్, గద్దల నాగేశ్వరరావు, బెజ్జంకి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నవోదయ 6 వతరగతి ప్రవేశ పరీక్ష

*బూర్గంపహాడ్ ,జనవరి 18,ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల లో నవోదయ ఆరో తరగతి నందు ప్రవేశ పరీక్ష శనివారం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి ఎదుసింహారాజు పర్యవేక్షకులు గా వ్యవహరించారు. మొత్తం విద్యార్థులు 171మంది విద్యార్థులకు 140 మంది విద్యార్థులు హాజరయ్యారని 31 మంది గైర్హాజరయ్యారని ఆయన తెలియజేశారు. పరీక్ష ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1:30 పరీక్ష నిర్వహించారు. ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రం కు చేరుకున్నారు. పరీక్షా కేంద్రంలో 8 మంది ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరిండెంట్ గా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రవిలా దేవి వ్యవహరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పరీక్షా కేంద్రంలో మౌలిక వసతులు ఏర్పాటు చేశారు .పరీక్షా కేంద్రం వద్ద ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేశారు.



## మంద కృష్ణ మాదిగను చంపేస్తామనే హెచ్చరికలు దారుణం

**చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి**

**పూర్తి రక్షణ కల్పించాలని టూ టౌన్ పోలీస్ స్టేషన్లోఫిర్యాదు**

**ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులుతూరు గంటి అంజయ్య**

*క్రైమ్ ఖమ్మం జనవరి 18 ప్రభాతవార్త :*

మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ మీద వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ కించపరిచే మాటలు మాట్లాడుతూ చంపేస్తామంటే హెచ్చరికలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఎం ఎస్ పి మహా మహాజన సోషలిస్ట్ పార్టీ ల అధ్యక్షులు తురుగంటి అంజయ్య ఫిర్యాదు అంశాల వివరాలు పత్రికలకు విడుదల చేసిన వివరాలు ఇలా ఉన్నాయి గత మూడు దశాబ్దాలుగా కృష్ణ మాదిగ నాయకత్వం లో ఎస్సీ వర్గీకరణకు సుదీర్ఘ పోరాటం నడుస్తుంది ఎస్సీ సామాజిక న్యాయ పోరాటం న్యాయబద్ధ మేనని ఆగస్టు ఒకటి 20 24 తేదీన అత్యున్నత దేశ న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పును ఇచ్చిన విషయాన్ని ఫిర్యాదులో ప్రస్తావించారు ఈ తీర్పును తక్షణమే అమలు చేయాలనిరాష్ట్రాలను ఆదేశిస్తూఎస్సీ వర్గీకరణ ప్రకటన వెలువడింది ఆ తీర్పులు అవమానిస్తూ ఆ తీర్పుకు వ్యతిరేకంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్ మరికొందరుపై రాజా ద్రోహం కేసు నమోదు చేయాలని పేర్కొనబడి ఉంది సుప్రీంకోర్టు తీర్పును గౌరవి ంచి సమర్ధించి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ పాలకులపై ఉన్నదని అలాంటి అత్యున్నత తీర్పులు కించపరచటం అగౌరపరచడం రాజ ద్రోహం కిందకు వస్తుందని వివరించారు ఎస్సీ ల్లోఉన్న సామాజిక 59 కులాలకు న్యాయం జరగాలని ఆ తీర్పులో ఉన్నప్పుడు మార మహానాడు నాయకుడు గంధరగోళం సృష్టించి ఘర్షణ వాతావరణాన్ని కల్పించే కుట్రలు చేస్తున్నారని ప్రజల మధ్య ఉన్న శాంతి అలజడి సృష్టిస్తున్నారని ఫిర్యాదులో పొందుపరిచారు ఈ ఫిర్యాదు విడుదల చేసిన వారిని ఎం ఎస్ పి ఖమ్మంసిటీ అధ్యక్షులు తురుగంటి రాము మాదిగ ఎమ్మార్పీఎస్ ఖమ్మం సిటీ అధ్యక్షులు బాకీ శ్రీను మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు దొడ్డేల సైదులు మాదిగ సూరేపల్లి నాగేశ్వరావు మాదిగ ఎమ్మార్పీఎస్ సిటీ నాయకులు చిప్పలపల్లి వీరస్వామి బండి రవి మాదిగ ఉన్నారు.

## రేపే నెల నెలా వెన్నెల సంకల్పం నాటిక ప్రదర్శన

*ఖమ్మం కల్చరల్ జనవరి 18 ప్రభాతవార్త:*

నెల నెలా వెన్నెల 90వ కార్యక్రమాన్ని ఈనెల 19 ఆదివారం సాయంత్రం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు అమరజీవి అన్నా బత్తుల రవీంద్ర నాథ్ సాంస్కృతిక కళా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మోటమర్రి జగన్ మోహన్ రావు ఏఎస్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా విశాఖపట్నం జాస్మిన్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో సంకల్పం నాటికను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు ఈ నాటికలో అందరు స్త్రీ పాత్రలే నటించడం విశేషం ముఖ్యఅతిథిగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి మారుత్ రిటైర్డ్ ప్రొఫెసర్ డిసిపి రావు ప్రముఖ న్యాయవాది జిల్లా లక్ష్మీనారాయణ వనం శ్రీముఖి బృందం చే శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు కళాభిమన్లు కళాకారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**-మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్**

*మహబూబాబాద్,జనవరి18,ప్రభాతవార్త:*

వాహన దారులందరు రోడ్డుభద్రతా నియమాలను పాటించాలని మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎం.సాయిచరణ్ తెలిపారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు రోడ్డు సెఫ్టీ, ట్రాఫిక్ నియమాలపై పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డితో కలసి మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అనుసరిస్తూ జీబ్రాక్రాసింగ్ లను వినియోగించాలన్నారు. వాహనాలను ఓవర్‌టేక్ చేయడం, హెల్మెట్ ధరించడం, సీతాకాలం, వర్షాకాలంలో రోడ్డుపై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై పిల్లలకు అర్ధమయ్యేరీతిలో అవగాహన కల్పించారు. ఈ నెల 1 నుండి 31వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.